నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం | జులై 19, 2024 | www.navatelangana.com

ఘనంగా మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- చండూరు



ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ మంత్రి , సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణా సంచాన్ని కాల్చి, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చండూరు టౌన్ ప్రెసిడెంట్ కొత్తపాటి సతీష్, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న ,గ్రంథాలయ మాజీ చైర్మెన్ తెలుకుంట్ల చంద్రశేఖర్, తెలుకుంట్ల జానయ్య, ఇడికోజు నాగరాజు పున్న సైదులు, గండూరి నగేష్, ఇరిగి రామన్న, భూతరాజు వెంకన్న నరేష్, అబ్దుల్, గౌస్, రాపోలు వెంకటేశం, గణపతి, క్రాంతి, కిరణ్, యాదగిరి, గణి, వినయ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డు సాధించిన చిన్నారికి కలెక్టర్ అభినందన

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ కు చెందిన వోరుగంటి పవన్ కుమార్ రూప రేణుకల పుత్రుడు వోరుగంటి రేయాన్ష్ రెండు సంవత్సరముల 8 నెలల బాబు వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్ స్థానం సాధించాడు దేశాల పేర్లు జంతువుల పేర్లు పక్షుల పేర్లు అంతరిక్షంలో ఉన్న గ్రహాల పేర్లు జనరల్ నాలెడ్జి ప్రశ్నలకు సమాధానాలు జాతీయ చిహ్నాలు 15 నిమిషములలో 150కి పైగా సమాధానాలు చెప్పి రికార్డు సాధించాడు. గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిచే మెడల్ సర్టిఫికెట్ తీసుకున్నాడు. ఈ చిన్నారి ప్రతిభకు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వసతి... అధోగతి



బాత్రూంలకు దోర్లు సరిగాలేని దృశ్యం

పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు పాలకుల నిర్లక్ష్యంతో సంక్షామ గృహాలుగా మారుతున్నాయి. పర్యవేక్షణ లేక...మెనూ అమలుకాక... సౌకర్యాలకు నోచుకోక విద్యార్థులంతా అల్లాడి పోతున్నారు. పాఠశాలలు తెరిచి నెలన్నర గడిచినా విద్యార్థులకు నేటికీ నోట్ పుస్తకాలు, యూనిఫామ్‌లు, అందివ్వలేదు. దుప్పట్లు కూడా పంపిణీ చేయక పోవడంతో చిన్నారులంతా చలికి వణికి పోతున్నారు. దాదాపు ఏ వసతి గృహంలోనూ మెనూ అమలు చేయక పోవడంతో చప్పిడి మెతుకులతోనే కాలం వెళ్లదీస్తున్నారు.



- నేటికీ అందని నోట్ పుస్తకాలు , యూనిఫామ్
- దుప్పట్లు లేక అవస్థలు
- పాఠశాలలు తెరిచి నెల గడిచినా పట్టించుకోని ప్రభుత్వం
- విద్యకు దూరంగా పేద విద్యార్థులు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో 60 ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టల్ లు ఉండగా అందులో 45 ప్రీ మెట్రిక్, 15 పోస్ట్ మెట్రిక్ హాస్టళు ఉన్నాయి. వీటిలో సుమారు 4700 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. అందులో 3200 మంది ప్రీ మెట్రిక్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, నాలుగు జతల యూనిఫాం, దుప్పట్లు పంపిణీ చేయాల్సి ఉంది. అదేవిధంగా ఎస్టీ సంక్షేమ శాఖకు సంబంధించి 18 ప్రీ మెట్రిక్, 11 పోస్టుమెట్రిక్, 13 ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో పోస్ట్‌మెట్రిక్ మినహాయించి సుమారు 5000 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. వీరందరికీ నోట్ పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, దుప్పట్లు ఇవ్వాల్సి ఉంది. అదేవిధంగా బీసీ హాస్టల్‌కు సంబంధించి నల్లగొండ జిల్లాలో 25 ప్రీ మెట్రిక్, 21 పోస్టు మెట్రిక్ హాస్టళు ఉన్నాయి. వీటిలో సుమారుగా ప్రీ మెట్రిక్ విద్యార్థులు 2200 మంది ఉన్నారు. ఈ విద్యార్థులకు కూడా నోటు పుస్తకాలు, యూనిఫామ్, దుప్పట్లను పంపిణీ చేయాల్సి ఉంది.

పుస్తకం అందితే ఒట్టు...

పాఠశాలకు వెళ్లేరోజునే వసతి గృహంలోని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉన్నా... జిల్లాలో ఏ వసతి గృహం విద్యార్థికీ ఇంతవరకు ఒక్కటంటే ఒక్క పుస్తకమూ అందలేదు. పుస్తకాలు లేక ఖాళీ బ్యాగులతో విద్యార్థులు పాఠశాలలకు వెళుతున్నారు. ఉపాధ్యాయులు చెబుతున్న పాఠాలు నోట్ పుస్తకాలలో రాసుకోవాలంటే దిక్కులు చూస్తున్నారు.

అందని యూనిఫామ్

ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో ఒక్క విద్యార్థికీ కూడా యూనిఫాం ఇవ్వలేదు. దీంతో చేసేదేమీ లేక విద్యార్థులు గతేడాది ఇచ్చిన యూనిఫాంతోనే పాఠశాలలకు వెళుతున్నారు. బడీడు పిల్లలు అంటే ఏడాది కాలంలో వారి శారీరక పెరుగుదల నమోదవుతూ ఉంటుంది. గత ఏడాది, ఇప్పటికి విద్యార్థుల ఎత్తు, బరువులో వ్యత్యాసం కనిపిస్తుంది. ఈ మేరకు వారు కొత్త యూనిఫాం కుట్టించుకుని పాఠశాలలకు రావాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులంతా చాలీచాలనీ యూనిఫాంతో బడులకు హాజరవుతున్నారు. గత నెల 13న పాఠశాలలు పున:ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి విద్యార్థులు యూనిఫాం కోసం ఎదురు చూస్తున్నారు.

దుప్పట్లు లేక ఇక్కట్లు...

ఎస్సీ, ఎస్టీ, బీసీ, హాస్టల్లో చదివే విద్యార్థులకు నేటీ వరకు దుప్పట్లను పంపిణీ చేయలేదు. ఇంటి వద్ద నుండి తెచ్చుకున్న దుప్పటిని ఇద్దరు, ముగ్గురు విద్యార్థులు కప్పుకుంటున్నారు. దుప్పట్లు పంపిణీ చేయకపోవడంతో రాత్రి వేళలో విద్యార్థుల దోమలు మోతతో...వర్షంతో చలికి వణుకుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

దోమల మోత...

జిల్లాలోని దాదాపు అన్ని వసతి గృహాల్లో దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం మారిన సీజన్లో దోమల బెడద రోజురోజుకూ తీవ్రతరమవుతోంది. దోమతెరలు కొనుగోలు చేసేందుకు అనుమతులు లేవని చెబుతున్న అధికారులు కనీసం కిటికీలు, డోర్లకు నెట్ (వల) కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో దోమల మోత అధికం కావడంతో విద్యార్థులకు కంటిమీద కనుకు కరువైంది. కొంతమంది అనారోగ్యానికి కూడా గురవుతున్నారు.

కన్నెత్తి చూడని వైద్యులు

నిబంధనల మేరకు ప్రతినెలా ప్రభుత్వ వైద్యులు సమీప వసతి గృహాలకు వెళ్లి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలి. కానీ చాలా హాస్టల్లో విద్యార్థులకు వైద్యులు వస్తారనే సమాచారం కూడా తెలియదు. ముఖ్యంగా ఈ సీజన్లో ఎక్కువగా విద్యార్థులు వ్యాధుల బారిన పడే ప్రమాదముంటుంది. జిల్లాకేంద్రంలో ఉన్న హాస్టళ్ల వైపే వైద్యులు కన్నెత్తి చూడడం లేదంటే... ఇక మారుమాల గ్రామాల్లో ఉన్న హాస్టల్లకు ఏమాత్రం వెళుతుంటారో అర్థం చేసుకోవచ్చు.



నేడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయాల ముట్టడి... స్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్

జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కునోట్ బుక్స్, యూనిఫాం, దుప్పట్లు, ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా ఆర్డీవో కార్యాలయం ముట్టడి చేస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ తెలిపారు. వసతి గృహ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో సమావేశాన్ని నిర్వహించి కార్యాచరణను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు నేటికీ నోట్ పుస్తకాలు, యూనిఫామ్ ,దుప్పట్లు పంపిణీ చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అన్ని సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, యూనిఫాం, దుప్పట్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం వరకు హాస్టల్ విద్యార్థులకు అందించకుంటే జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాల ముందు నిరాహార దీక్షలకు పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, ముస్కు రవిందర్, చందు పావని, మౌనిక,అజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో రుణమాఫీ

- 31 వేల కోట్ల మాఫీతో కాంగ్రెస్ చరిత్ర సృష్టించింది
- జిల్లాలో 60 కోట్లతో పాఠశాలలకు మరమ్మతులు
- 26 నెలల్లో ప్రాజెక్టులు పూర్తికి సీఎం నిర్ణయం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



తెలంగాణ లో రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ పథకం దేశంలోనే ఎక్క డ కనివిని ఎరగని రీతిలో పండుగ వాతావరణం లో నిర్వహించడం జరిగిందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఒకేసారి సుమారు రూ. 31,000 కోట్ల రూపాయల రూ. 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని స్పష్టం చేశారు.రుణమాఫీలో భాగంగా నల్గొండ జిల్లాకు గురువారం రూ. 481.63 కోట్ల రూపాయలు రాష్ట్రంలోనే అత్యధికంగా వచ్చాయని తెలిపారు. రుణాల మాఫీ కోసం గురువారం నిధులు విడుదల కార్యక్రమం ఏర్పాటు సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎంఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. రాబోయే కాలంలో మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చి జిల్లా ప్రజలకు అండగా ఉంటామన్నారు. రుణమాఫీ పొందిన రైతుల ఖాతాలలో డబ్బులు పడకు న్నా, పాత బాకీ కి ఎవరైనా జమ చేసుకున్న నేరుగా నాకు గాని, జిల్లా కలెక్టర్ గాని ఫోన్ చేయండని సూచించారు. జిల్లాలో రూ.60 కోట్లతో పాఠశాలల్లో గదుల నిర్మాణం, మౌలి క వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఎస్ఎల్‌బిసి సొరంగం, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుల పూర్తికి గ్రీన్ ఛానల్ లో నిధులను పెట్టించి 26 నెలల్లో పనులు పూర్తి అయ్యేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.

ముఖ్యమం త్రికి ధన్యవాదాలు

నల్గొండ జిల్లాలో పండగ వాతావరణం నెలకొందని వెంకటరెడ్డి అన్నారు. రైతులంతా చాలా సంతోషంగా ఉన్నారని, స్వయంగా 5 కిలోమీటర్లు ట్రాక్టర్ నడుపుతూ వేదిక వద్దకు వస్తుంటే వేలాది మంది అన్నలు, తమ్ముళ్లు, అక్కలు, చెల్లెలు పరుగులు తీస్తూ వచ్చారని గుర్తు చేసుకున్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిజం చేసి నందుకు ధన్యవాదాలు తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీ హామీ ఇచ్చినప్పుడు అనేకమంది సందేహాలు వ్యక్తం చేశారని, కానీ మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని రైతుల గుండెల్లో నిలిచిపోయారని సిఎం ఉద్దేశించి వ్యాఖ్యానించారు..నల్గొండ నియోజకవర్గం లో 8,358 ఖాతాల ద్వారా 7,890 కుటుంబాలకు రుణమాఫీ జరిగిందని, ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం 46.16 కోట్ల రూపాయలు కేటాయించిందని, నల్గొండ జిల్లాలో 83,121 ఖాతాల ద్వారా 78,757 కుటుంబాలు రుణమాఫీ పొందారని, ఇందుకోసం రూ. 481.63 కోట్ల రూపాయలు కేటాయించారని వివరించారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష రూపాయల లోపు రుణాలు కలిగిన దాదాపు 11 కోట్ల కుటుంబాలకి 11.50 లక్షల ఖాతాల ద్వారా రూ.6,098 కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

ఎస్ఎల్‌బిసి, బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు గ్రీన్ ఛానల్ లో పెట్టి ముందుకు తీసుకుపోయేం దుకు సహకరించిన మీకు కృతజ్ఞతలు అంటూ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సహకారంతో జిల్లాకు రూ.481.63 కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు పంట రుణాల మాఫీలో భాగంగా లక్ష రూపాయల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ గురువారమే వారి బ్యాంకు ఖాతాలలో నిధులు జమ అవుతాయని తెలిపారు. ఏదైనా సాంకేతిక సమస్య వల్ల రైతుల ఖాతాలలో నిధులు జమ కానట్లయితే జిల్లా స్థాయిలో ఐదు మంది అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. సెల్ ఫోన్ నెంబర్ 7288800023కు ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేష్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశంరామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తలపాగతో ప్రత్యేకంగా...

ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ అమలు చేస్తున్న సందర్భంగా రుణమాఫీ సంబరాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోజరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తలపాగ ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మర్రిగూడ బైపాస్ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సంబరాల్లో పాల్గొనేందుకుగాను ఆయన నల్గొండ క్లాక్ చౌరస్తా నుండి ట్రాక్టర్ పై బయలుదేరారు.భారీ ఎత్తున ట్రాక్టర్ బైక్ ర్యాలీలో భాగస్వామి అయిన మంత్రి ట్రాక్టర్‌ను స్వయంగా డ్రైవింగ్ చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ -మిర్యాలగూడ

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు లక్షలోపు రుణ మాఫీ సందర్భంగా గురువారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి బస్టాండ్ మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు కార్యాలయంలోని రైతు వేదిక భవనంలో రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు అనంతరం రాజీవ్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం బాణాసంచి కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం రైతు రుణమాఫీ అమలు చేసినట్టు తెలిపారు రెండు లక్షల వరకు రైతుల రుణాలను మాఫీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ నాగమణి ఎంపీడీవో శేషగిరి శర్మ తాసిల్దార్ హరిబాబు కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరి బాలు, బసవయ్య గౌడ్, షేక్ జిందా, పీతంబర్ రెడ్డి, ఇజ్రాయిల్, గుండు నరేందర్, ఆవుల దేవేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ :కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫి చేయడం పట్ల మండలంలోని తుంగపహాడ్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగుంట్ల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం హామిని అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అరుణ బలరాం నాయక్ , మండల కాంగ్రెస్ నాయకులు రెమడల శ్రీనివాసు, మచ్చ వెంకన్న , బెడ్డూరి చెన్న రెడ్డి , మహేశ్వరపు శ్రీను , రాములు, సునీత ,మంగమ్మ , పుష్ప , లక్ష్మమ్మ, శివ , తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మండల కేంద్రంలోని బంగారిగడ్డ రైతు వేదిక లో రైతు రుణమాఫీ సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. రైతులు బంగారుగడ్డ సర్కిల్ చేరుకొని ట్రాక్టర్లతో డప్పు చప్పులతో ఆనందంతో చిందులు వేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీతో రైతువేదిక వద్దకు ర్యాలీతో చేరుకుని రైతు రుణ మాఫీ నిధుల విడుదల కార్యక్రమానికి హాజరు అయ్యారు. అనంతరం రైతు వేదిక నందు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు రైతులు పాల్గొని ముఖ్యమంత్రి తో వారి యొక్క ఆనందాన్ని పంచుకొని వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సంబరాలు అంగరంగ వైభవంగాజరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ ఈ ఓ లు, ఎస్బిఐ మరియు యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు , రైతు సేవ సహకార సంఘం చండూరు పాలక వర్గ సభ్యులు, కార్యదర్శి సిబ్బంది, బంగారిగడ్డ మాజీ ఎంపీటీసీ, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి..?

- పోలీస్ క్లూస్ టీం, డాగ్ స్కాడ్ పరిశీలన

నవతెలంగాణ -పెద్దవూర



అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన గురువారం మండల కేంద్రంలో పెద్దవూర వై జంక్షన్ వద్ద జరిగింది. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవూర మండలం పొట్టేవానితండా గ్రామ పంచాయతీ పరిధిలోని రామన్న గూడెం తండాకు చెందిన గిరిజన మహిళ బానావత్ నానుకు (55) గురువారం మృతి చెందివుంది. మృతురాలి ఇంట్లో అద్దెకు ఉంటున్న మస్తాన్ అనే వ్యక్తి గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు పొన్ చేయగా రిసీవ్ చేయలేదు. దీంతో మస్తాన్ఇంట్లోకి వెళ్లి చూడగా నోట్లో నుంచి, ముక్కులోనుంచి వచ్చిన నురుగు చూసి ఆమె చనిపోయిందని తెలుసుకొని ఈ విషయం స్థానిక ఎస్ఐ వీరబాబుకు తెలిపారు.సాగర్ సీఐ బీసన్న, పెద్దవూర ఎస్ఐ లు కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈవిషయం పోలీస్ క్లూస్ టీం, డాగ్ స్కాడ్ వచ్చి సుమారు రెండు గంటలకు పైగాఇన్వెస్ట్ గేషన్ చేశారు. ఆమె శరీరం పై ఎలాంటి గాయాలు కనిపించలేదు. అలాగే ఆమె ఇంట్లో కొంత కొంత బంగారం వున్నదని కుటుంబసభ్యులు చెక్‌చేసుకున్నారు. ఆమె శరీరం పై వున్న బంగారం అంతా కరెక్టు గానే ఉందని తెలిపారు. ఆమె మృతికి నిజమైన కారణం తెలుసుకోవడానికి మృత దేహాన్ని నాగార్జున సాగర్ కమల నెహ్రూ ఆసుపత్రిలో పంచనామ అనంతరం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్లు తెలిపారు. ఈ మేరకు సాగర్ సీఐ, పెద్దవూర ఎస్ ఐ దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం

నవ తెలంగాణ -నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం 'అమ్మ మాట%-% అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మూడేళ్ల నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిచాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు అందుతున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, సూర్యకళ, కార్యదర్శి సూర్య ప్రకాష్, హెచ్ఎం శ్రీను, శ్రీలత, కిరణ్, ఆయాలు, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలి



దేవరకొండ

నవతెలంగాణ-దేవరకొండ

ఆశాలకు కనీస వేతనం 18వేలు అమలు చేసి, పరీక్షలు పెట్టే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు గురువారం ఆశ వర్కర్ల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాల సమస్యలు పరిష్కరించకుండా వారిని ఇబ్బందులకు గురి చేసే ఎగ్జామ్ నిర్వహించడం దేనికని ప్రశ్నించారు. పరీక్ష వల్ల ప్రమోషన్ ఇవ్వడం, రెగ్యులర్ చేస్తామని చెప్పకుండా ఎందుకు పెడుతున్నారనీ ప్రశ్నించారు. ప్రభుత్వానికి క్లారిటీ లేకుండా వాళ్ళ జ్ఞాపకశక్తిని ప్రదర్శించడానికి పెట్టే పరీక్ష ఎట్టి పరిస్థితుల్లో రాయబోమని అన్నారు. జాబ్ చార్ట్ రూపొందించాలని, పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, అర్హత కలిగిన ఆశాలకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50 లక్షల ప్రమాద బీమా, మట్టి ఖర్చులకు 50వేలు, లెప్రసీ సర్వే ,పల్స్ పోలియో, వివిధ ఎలక్షన్ల డ్యూటీలో డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు ఓ. యాదగిరి,ఆశ యూనియన్ నాయకులు కె శైలు, బి.విమల,టి పుష్పలత కోటమ్మ, ఏ కళావతి, జయ, రేవతి, ఆర్. విజయ, శారద, జె పార్వతి, ఎస్ పద్మ టి రాణి, జి లావణ్య ఎం ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎల్ఏ ఆఫీస్ లో వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ ఎమ్మెల్యే, రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ కనీస ఫిక్స్ వేతనం 18,000 నిర్ణయించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని,



నల్లగొండకలెక్టరేట్

ఇన్సూరెన్స్ 50 లక్షలు,పెన్షన్ రూ. 10వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం 5 లక్షలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భీమగాని గణేష్, సలివోజు సైదాచారి, ఆశా కార్యకర్తలు టీ. పార్వతమ్మ, జీ. పూలమ్మ, రాజేశ్వరి, ధనమ్మ, నాగమ్మ, ఎల్లమ్మ శైలజ, స్రవంతి, రేవతి, కనకదుర్గ, శారద, జ్యోతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డా. మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ సమ్మె కాలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, ఆశలకు నష్టం కల్గించే పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ బైరం దయానంద్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, మండల, దామరచర్ల మండలం నాయకురాలు రమణకుమారి, పద్మ, గౌసియా, శారద, వేములపల్లి ఆశలు విగ్నేశ్వరి, బంగారు గడ్డ వసంత, జయమ్మ, నాగలక్ష్మి, నిర్మల, ప్రకాష్ నగర్ ఆశాలు జ్యోతి, మంగతాయి, అడవిదేలపల్లి జానకమ్మ సావిత్రమ్మ పాల్గొన్నారు.



మిర్యాలగూడ



మునుగోదు

మునుగోదు : చాలీచాలని వేతనాలతో ఏళ్ల తరబడి నుండి ఎట్టి సాకిరి చేస్తున్న ఆశాలకు ఏఎన్ఎం, జీఎన్ఎంలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూజిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెరుగుతున్న ధరల కనుగుణంగా ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ. 18000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు చండూరు మండల కన్వీనర్లు వరికుప్పల ముత్యాలు, జెర్రిపోతుల ధనంజయ గౌడ్,ఆశా వర్కర్ల సంఘంజిల్లా ఉపాధ్యక్షులురమావత్ కవిత,జిల్లా కమిటీ సభ్యులు జంపాల వసంత, నీల జ్యోతి, పద్మలలిత, పందుల పద్మ అందుగుల యాదమ్మ, పోలే మమత, మునుగోటి కవిత, నాగమణి ,తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఏజీపీలుగా తడకమళ్ల వేణుగోపాల్ రావు, కోణం రఘురామయ్య



నవతెలంగాణ-సూర్యాపేట

ఇన్‌చార్జి ఏజీపీ వేణుగోపాలరావు, సీనియర్ జూనియర్ సివిల్ కోర్టుల ఇన్‌చార్జీ ఏజీపీగా కోణం రఘురామయ్యలు బాధ్యతలు స్వీకరించారు. గురువారం స్థానిక కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డిని వారు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి డప్పు మల్లయ్య, కోశాధికారి వీరేశ్ ,డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, న్యాయవాదులు పసల బాలరాజ్, అనంతుల సందీప్, పత్తిపాక రాధాకృష్ణ, సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు ఇన్‌చార్జి ఏజీపీలను అభినందించారు.

'పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరీ బాధ్యత'



నవతెలంగాణ-కోదాదరూరల్

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంవీఐ జిలాని, మై హోమ్ ఎస్టేట్ మేనేజర్ చెరుకు అశోక్‌లు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని మైహోమ్ ఎస్టేట్ యాజమాన్యం రవాణా శాఖ సంయుక్తంగా మైహోమ్ ఎస్టేట్లో వనమాహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నాటిన ప్రతి మొక్కను చెట్టుగా ఎదిగేందుకు సంరక్షణ బాధ్యత తీసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా 300 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చెరుకు అశోక్, భాస్కర్, ముత్యాలు, విష్ణువర్ధన్ రావు, బాలు, ప్రవీణ, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిలో జిల్లాను రోల్ మోడల్‌గా చేసిన ఘనత జగదీశ్‌రెడ్డిదే



సూర్యాపేట...

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్రంలో సూర్యాపేట జిల్లాను అభివృద్ధిలో రోల్ మోడల్‌గా చేసిన ఘనత మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి కే దక్కుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ అన్నారు. జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గురువారం స్థానిక కోర్టు చౌరస్తాలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ తో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు అభివృద్ధిని ఆశీర్వదించి మరోసారి మాజీ మంత్రిజగదీశ్‌రెడ్డికి సూర్యాపేట శాసనసభ్యుడిగా తిరుగులేని మెజార్టీ ఇచ్చి హ్యాట్రిక్ విజయం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, 40వ వార్డు కౌన్సిలర్ తాహెర్ పాషా, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బత్తుల జానీ యాదవ్, బొడ్డు దుర్గయ్య మచ్చ రాము, గుంజ శ్రీను,టిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దేవుళ్లందరి ఆశీర్వాదాలతో మాజీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు అన్నారు. జగదీశ్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక సాయిబాబా దేవాలయంలో పూజలు నిర్వహించి ఆలయం ఎదుట యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవ చేయాలన్నదే జగదీశ్ రెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. సూర్యాపేటలో మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి పేరు చిరస్థాయిలో నిలిచి పోతుందన్నారు. 10 ఏళ్లపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్ళు కౌన్సిలర్ నిమ్మల స్రవంతి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సల్మా మస్తాన్, పార్టీ ఉపాధ్యక్షురాలు సారంగుల కరుణశ్రీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు చేనగాని అంజమ్మ, నల్లపాటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

30వ వార్డులో...

మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక 30వ వార్డులో జిల్లా నాయకులు తెలంగాణ



సూర్యాపేట...

ఉద్యమ కారుడు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని, నియోజకవర్గం మొత్తం కనివిని ఎరగని రీతిలో అభివృద్ధి పరిచి ప్రజల మనస్సు చూరగొని ముచ్చటగా మూడో సారి శాసనసభ్యులు గా గెలిచిన జగదీశ్ రెడ్డి భవిష్యత్ లో మరెన్నో పదవులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమం లో పార్టీ వార్డు ప్రధాన కార్యదర్శి మద్ది ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఈదుల శంకరయ్య, యూత్ అధ్యక్షులు హాజరీ ప్రదీప్ కుమార్, దాచేపల్లి సుజాత,బి సి అధ్యక్షులు సిద్ది అశోక్ కుమార్, చింత రామ్ ప్రసన్న, జగదీశ్, శ్వేత, వార్డు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్వపల్లి : మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి దావల వీరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం కేకును కట్ చేసి,పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కడారి నరేష్, పెద్దయ్య, పులిచెర్ల ప్రభు మామిడి రాజలింగం, దాసరి ఉషయ్య కడారి యాగానందం, దావుల నాగరాజు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ చౌరస్తాలో అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, నాయకులు దూపటి రవీందర్, మోడెపు సురేందర్,కందుకూరి ప్రవీణ్, కందుకూరి బాబు, ఆకుల వీరయ్య, బర్ల వెంకన్న, యాకూబ్ నాయక్, అడ్డబొట్టు చారి, త్రిశూల్, నాయుడు, మల్లేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి



నేరేడుచర్ల....

ప్రదాత, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీచేశారు..ఈ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,మాజీ మార్కెట్ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్ , మాజీ ఎంపీపీ సైదులు, మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ గుర్రం మార్కండేయ,పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, బీఆర్ఎస్



పెన్‌పహాడ్....

నాయకులు,రాపోలు నవీన్,సుందరయ్య, సుదర్శన్, పిచ్చి రెడ్డి,రవీందర్, రాజేష్,రామస్వామి,వెంకన్న భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండల కేంద్రంలో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ చేసి అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ జగదీష్ రెడ్డి మంచి మనసున్న నాయకుడని బిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలనలో మండలంలోని అన్ని గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు. చరిత్రలో జగదీష్‌రెడ్డి పేరు స్థిరంగా నిలుస్తుందని, నిరాడంభరుడైన జగదీష్ రెడ్డి తమకు ఆదర్శమని ఆయన అడుగుజాడల్లో నడిచి బిఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలో తేవడానికి పనిచేస్తామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి మామిడి అనిత అంజయ్య పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, తెలంగాణ వికాస సమితి జిల్లా అధ్యక్షుడు బిట్టు నాగేశ్వరావు, నాయకులు పాదిళ్ల నాగార్జున, నల్లపు శ్రీనివాస్, ఊరుగొండ రాధాకృష్ణ, బాదే ధర్మయ్య, మీసాల దేవయ్య, కొండేటి సతీష్ పాల్గొన్నారు.

ఇబ్బందులు తలెత్తకుండా రైతు రుణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా రుణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 56,217 మంది రైతులకు 282,98 కోట్ల రూ? రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవుతుందని తెలిపారు.బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు.రైతు ముఖంలో సంతోషం కనిపించేలా బ్యాంకు మేనేజర్లు సెవలందించాలి. రైతులకు రుణమాఫీ ఏ ఖాతాలో జమ చేసామే బ్యాంకర్లు రైతులకు తెలపాలన్నారు. రైతు పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ నంబర్, బ్యాంక్ వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన రుణ వివరాలు, రుణమాఫీ జరిగిన తరవాత మిగిలిన రైతుల వివరాలు కూడా సేకరించాలని, రుణ మాఫీ వచ్చిన వారి వివరాలు పక్కగా ఉండాలన్నారు.భ్యాంకులలో ప్రత్యేక సమయం, ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రైతు రుణ మాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు పాల్గొనాలని సూచించారు.బకాయిలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండులక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని, రైతులు రుణమాఫీకి దరఖాస్తు చేసేప్పుడు తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకాలు, బ్యాంక్ పాసు పుస్తకాల జిరాక్స్ కాపీలను జతపరచాలని పేర్కొన్నారు. 2023 డిసెంబర్ 09 వ తేది వరకు బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకుని ఇప్పటి వరకు తిరిగి చెల్లించని రైతులకు రుణ మాఫీ ఉంటుందని తెలిపారు.గ్రామ, మండల, జిల్లా స్థాయి లో రుణ మాఫీకి సంబంధించి అర్హుల యొక్క జాబితా వ్యవసాయ శాఖ ద్వారా బ్యాంకులకు తెలియపరచడం జరుగుతుందన్నారు. రుణమాఫిలో సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు రైతులకు ఇబ్బందులు తలెత్తితే హెల్ప్ డస్క్ ద్వార పరిష్కారానికి చర్యలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ లో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ అధికారి భాపుజి,వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

- ఫీల్డ్ అధికారి వెంకట్



నవతెలంగాణ-కోదాదరూరల్

మెగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి రైతులు అధిక లాభాలు సాధించాలని డివిజన్ ఫీల్డ్ అధికారి వెంకట్ అన్నారు. మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండల పరిధిలోని లక్కవరం గ్రామ శివారులోని ఎస్కె నాజర్ సుమారు 10ఎకరాల 20కుంటలు వ్యవసాయ భూమిలో గురువారం ఆయన ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటిన నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. అదనపు ఆదాయాన్ని పొందేందుకు అంతర పంటలు సాగుచేసుకోవచ్చన్నారు. ఆయిల్ ఫామ్ రైతులకు బిందు సేద్యం రాయితీపై లభిస్తుందని బ్యాంకు రుణాలు అందిస్తామని, ఎరువులు, అంతర్ పంటల యజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరాకు సంవత్సరానికి రూ.4,200 చొప్పున 4 సంవత్సరాలు రాయితీ ఇస్తుంది. మొదటి నాలుగు సంవత్సరాలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రోత్సాహకం అందజేస్తుందని తెలిపారు. 90శాతం సబ్సిడీతో డ్రిప్పు లభిస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేష్ 8187897058ను సంప్రదించగలరని వారు పేర్కొన్నారు. ఇట్టి పంటకు కూలి ఖర్చులు తక్కువ,కోతుల బెడద ఉండదని వారు తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు, ప్రభుత్వం కేటాయించిన కంపెనీ వారే విక్రయిస్తారని వారు పేర్కొన్నారు. అనంతరం రైతులకు రైతు డైరీని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ ఉద్యానవన అధికారి రవి నాయక్, కోదాడ డివిజన్ పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ అధికారి వెంకటేష్, మండల ఫీల్డ్ అసిస్టెంట్ మట్టపల్లి నరేష్, గ్రామ పెద్దలు బుర్రా పుల్లారెడ్డి, బుర్రా నరసింహారెడ్డి, కబీర్ సాహెబ్, బాబు నాయక్, రైతులు పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయికి అలవాటు పడి యువత జీవితాన్ని బలి చేసుకోవద్దు

- డీఎస్పీ గొల్లూరి రవి

నవతెలంగాణ-సూర్యాపేట

డ్రగ్స్, గంజాయి, తదితర మత్తుపదార్థలకు యువత అలవాటు పడి తమ జీవితాలను బలి చేసుకోవద్దని డీఎస్పీ గొల్లూరి రవి అన్నారు.జిల్లాఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామి కావాలని కోరారు. విద్యార్థులందరూ కూడా డ్రగ్స్, గంజాయి తదితర ఆరోగ్యానికి హానికరమైన పదార్ధాల గురించి తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని కోరారు. చదువుకున్న విద్యార్థులు అందరూ తాము డ్రగ్స్ కు దూరంగా ఉండటమే కాకుండా సమాజంలోని తమ కుటుంబంలోని మిగతా వారందరిని, స్నేహితులను కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ జి.రాజశేఖర్, కళాశాల డైరెక్టర్ కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల : నేటి ఆధునిక సమాజంలో యువత అన్ని విషయాలపై అవగాహనతో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉన్నదని హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు అన్నారు. నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు నేటి సమాజంపై ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్, గంజాయి, మద్యం మత్తు పదార్థాల వల్లజరిగే నష్టాలను విద్యార్డులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఏ. రవీందర్ నాయక్ కళాశాల ప్రిన్సిపాల్ గుడిపాటి లక్ష్మయ్య, వనపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీఐ శ్రీను నాయక్ అన్నారు.గురువారం డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు. యువత డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని ప్రభుత్వ ఉద్యోగాలకు పనికి రాకుండా అవుతున్నారని డ్రగ్స్ వాడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించా ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు స్టేషన్ సిబ్బంది ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : యువత గంజాయి,మత్తు, మారక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అని ఎస్సై మధు నాయుడు సూచించారు. గురువారం డ్రగ్స్ నిర్మూలనపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత గంజాయి మత్తు పదార్థాలకు మారకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసు కుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తండు వెంకటనారాయణ గౌడ్ శ్రీనివాస్, రమేష్, మల్లయ్య, కృష్ణ, వెంకన్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చిలుకూరు

ఎన్నికల హామీలో ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీలో భాగంగా నేడు లక్ష రుణమాఫీ ఒకే దఫాలో చేయటం అర్శించదగ్గ విషయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్ నగర్ ఎమ్మెల్యే ఉత్తం కుమార్ రెడ్డి ,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓకే దాపాలో లక్ష రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తిరిగి రెండవసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాగులు పంపిణీ చేసిన పాదూరి కరుణ

నవతెలంగాణ-తుంగతుర్తి



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం జ్ఞాపకార్థంగా మండల పరిధిలోని కర్విరాల కొత్తగూడెం ప్రాథమిక, ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు అంకితం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం కూతురు పాదూరి కరుణ బ్యాగులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్విరాల కొత్తగూడెం పోరాటాలకు పురిటి గడ్డ అని అన్నారు. మల్లు స్వరాజ్యం పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలని ఉన్నారు. ఆమె జీవితం పేద ప్రజలకు అంకితం చేసిందని అన్నారు.విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంకితం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మల్లు కపోతంరెడ్డి, భీమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, దాచేపల్లి సింగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాటి సుధీర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట మల్లు, ఫర్వీన, హర్షవర్ధిని, అంగన్వాడి టీచర్లు లక్ష్మీబాయి, శారద, ఆయాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు గురువారం సిహెచ్ఓ చరణ్ వర్షాకాలం సీజన్లో వచ్చే వ్యాధులపై అవగాహనా కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థిని కలుషితమైన ఆహారాన్ని నీటిని తీసుకోవద్దని సూచించారు. వ్యక్తిగత , పరిసరాల శుభ్రతను పాటించాన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ నాగరాణి హెల్త్ అసిస్టెంట్ వీరయ్య ఏఎన్ఎం జ్యోతి ఆశా కార్యకర్తలు అరుణాస్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రిప్పర్ పట్టివేత

నవతెలంగాణ-కోదాదరూరల్

మండల పరిధిలోని గుడిబండ గ్రామం వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రిప్పర్‌ను రూరల్ పోలీసులు పట్టుకున్న ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జోరుగా ఇసుక ఆంధ్ర నుండి కోదాడకు ఇసుక తోలుతున్నట్లు గుర్తించిన పోలీసులు పట్టుబడి చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కు ఇసుక టిప్పర్ను తరలించారు. అర్ధరాత్రి కొందరు ముఠాగా ఏర్పడి టిప్పర్‌లతో ఆంధ్ర నుండి కోదాడ కు ఇసుక తోలుతూ డంప్ ఏర్పాటు చేసి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అమ్ముతున్నట్లు పలువురు తెలుపుతున్నారు.ట్రిప్పర్ డ్రైవర్ పై రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

ఒకే రోజు మూడు ఇండ్లల్లో చోరీ



నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రమైన గరిడేపల్లిలో బుధవారం రాత్రి దొంగలు హల్చల్ చేశారు. ఏకంగా ఒకేరోజు రాత్రి మూడు ఇండ్లలో చోరికి పాల్పడ్డారు. దొంగతనం జరిగిన ఈ మూడు ఇండ్లకు చెందినవారు తాళాలు వేసి ఊరికి వెళ్లారు. తాళాలు వేసి ఉన్న ఇండ్లను గుర్తించిన దొంగలు ఈ దొంగతనానికి పాల్పడ్డారు. దొంగతనానికి పాల్పడే సమయంలో పక్కనే ఉన్న ఇంటికి బయటవైపు గడియపెట్టారు. గరిడేపల్లికి చెందిన రైస్ మిల్లు యజమాని రామచంద్రరావు ఇంటిలో, ఖాజా మొయినోద్దీన్ ఇంటిలో, గట్టికొప్పుల సత్యనారాయణరెడ్డి ఇంటిలో దొంగతనం చేశారు. రామచంద్రరావు కుటుంబం బెంగుళూరులోని కూతురు ఇంటికి వెళ్లగా, ఖాజా మొయినోద్దీన్ కుటుంబంతో కలిసి మొహరం పండుగకు కోదాడుకు వెళ్లారు. గట్టికొప్పుల సత్యనారాయణరెడ్డి కుటుంబం హైదరాబాద్‌కు వెళ్లినట్లు తెలిసింది. వీరందరు ఇండ్లకు తాళాలు వేసి వెళ్లగా తాళం వేసి ఉన్న ఈ ఇండ్లకు వెళ్లి తాళాలు పగులగొట్టి దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. రామచంద్రరావు ఇంటిలో సుమారు 2లక్షల 10వేలు నగదు పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఖాజామొయినోద్దీన్ ఇంటిలో తులం బంగారం పోయినట్లు తెలిపారు. గట్టికొప్పుల సత్యనారాయణరెడ్డి ఇంటిలో 3వేల రూపాయల నగదు పోయినట్లు తెలిపారు. అర్ధరాత్రి ఇద్దరు అగంతకులు తచ్చాడుతుండగా చూసిన ఒక వ్యక్తి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తిరిగినప్పటికి అగంతుకులు దొరకలేదు. అప్పటికే ఒక ఇంటిలో దొంగతనం చేసిన దొంగలు మిగతా రెండు ఇండ్లలో దొంగతనం చేసే సమయానికి పోలీసులు సైరన్ వేసుకుని పెట్రోలింగ్ చేయటంతో దొంగలు పరారయి ఉంటారని గ్రామస్తులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు విచారణ జరుపుతున్నట్టు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- గాయత్రీ నర్సింగ్‌హోం చైర్మెన్ డాక్టర్ రామ్మూర్తి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని గాయత్రీ నర్సింగ్ హోం చైర్మెన్ డాక్టర్ రామ్మూర్తి అన్నారు. మండల పరిధిలోని భక్తాలపురం గ్రామంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులకు గురువారం గ్రామ చైతన్య వేదిక ఆధ్వర్యంలో గాయత్రీ నర్సింగ్ హెూం సౌజన్యంతో ఉచితంగా నోట్స్ బుక్స్, కంపాక్స్ బాక్సులు, పెన్నులు, పెన్సిల్, చరిత్ర, భౌగోళిక పటాలను అందజేసి మాట్లాడారు. ప్రయివేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే నిపుణులైన ఉపాధ్యాయులు ద్వారా విద్యార్ధులకు అందుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చైతన్య వేదిక భక్తాలపురం కోఆర్డినేటర్ నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చైతన్య వేదిక కోరగానే సాయం అందజేసిన డాక్టర్ రామ్మూర్తికి ధన్యవాదాలు తెలిపారు. సూర్యాపేట యూరలాజిస్తు కిడ్నీ స్పెషలిస్ట్ చికూరి సాధన్ కుమార్ స్కూల్ పిల్లలకు ఒక జత బుట్లు అందజేయడానికి స్థానిక స్కూల్ టీచర్ సుజాత కోరిక మేరకు అంద జేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు పరిపూర్ణచారి, మాజీ ఎంపీటీసీ చింతం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నెమ్మని వెంకటేశ్వర్లు, సుజాత, సైదానాయక్, వహీద్, చైతన్య వేదిక సభ్యులు ఇరుగు రమేష్, గోపాలదాస్ సందీప్ కుమార్, అశోక్, సతీష్, నాగర్జున, నాగేంద్రబాబు, లింగరాజు, వేణు తదితరులు పాల్గొనగా సూర్యాపేట పట్టణం లోని మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్స్ జ్యోతీ కరుణాకర్, నిమ్మల వెంకన్న, బైరబోయిన శ్రీను, కొమ్ముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



నవతెలంగాణ-మోతె

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో రైతులకు పంట రుణమాఫీపై అవగాహన కల్పించి మాట్లాడారు.తమ ప్రభుత్వం మొదటి విడతగా లక్ష రూపాయలు మాఫీ చేసిందని, గత ప్రభుత్వం రుణమాఫీల పేరుతో రైతులను దగా చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆగస్టు 15లోపు రెండు లక్షల రూపాయలు మాఫీ చేసి అన్నదాతలను ఆదుకు ంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఆర్డీఓ సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, తాసిల్దార్ సంఘమిత్ర ఇన్చార్జి ఎంపీడీవో హరిసింగ్ నాయక్ వ్యవసాయ అధికారి అరుణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు రైతులు నాయకులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎర్రవరం పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కన్నారెడ్డి, మాజీ డైరెక్టర్ నరసింహారెడ్డి, కొప్పుల లక్ష్మారెడ్డి, ఎర్రవరం గ్రామ శాఖ అధ్యక్షులు లతీఫ్, దేవాలయ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి, వీర నాగిరెడ్డి, రామయ్య, వెంకటరెడ్డి, నాగిరెడ్డి, సైదిరెడ్డి, నరసింహారెడ్డి, అంజిరెడ్డి మట్టపల్లి గురవయ్య భూపాల్ రెడ్డి వెంకటేశ్వర్లు జీవరత్నం, వెంకటరెడ్డి, సంజీవరెడ్డి, లింగయ్య, బాబు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే.. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏడి రజని, పిఏసిఎస్ చైర్మన్లు నంబూరు సూర్యం, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేంకటాచారి, తాజా మాజీ జెడ్పిటిసి కృష్ణకుమారి, అప్పారావు, బ్రహ్మయ్య, తిరుపతయ్య, ఏతఊ మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో వ్యవసాయం పండుగ

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

వ్యవసాయం దండగ కాదని పండుగని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి నిరూపించిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలలో రైతు రుణమాఫీ డబ్బును ప్రభుత్వం రైతుల ఖాతాలోకి నేరుగా వేస్తుందని ఆయన అన్నారు. గతంలో పాలకులు ప్రజలను ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గారడి మాటలతో కాలం వెల్ల దీశారని ఆయన ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ప్రతిదీ అమలు చేసి తీరుతుందని అన్నారు. ఈ సందర్భంగా రైతు వేదిక ముందు సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, మాజీ జెడ్పిటిసి పిన్నని కోటేశ్వరరావు, గ్రామ శాఖల అధ్యక్షులు గజ్జల సైదిరెడ్డి, నారాయణ ప్రవీణ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీనివాసు, వెంకటరెడ్డి, చింతం వెంకటేశ్వర్లు, ఇటుకల శ్రీనివాసు, ముత్తినేని శ్రీనివాసు, చెరుకు ఉపేందర్, ఒగ్గు వెంకన్న, బండి రామకృష్ణారెడ్డి, జూకూరి గాంధీ, దొంగరి సైదులు, మామిడి సైదులు, చింతమల్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న టీచర్‌కి సన్మానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా దురాజుపల్లి, నారాయణగూడెం లకు సరళ కుమారి, కిరణ్ లకు ప్రధానోపాధ్యాయులు ఇటుకుల నగేష్, సహ ఉపాధ్యాయురాలు పాపని, వాణి ఆధ్వర్యంలో గురువారం సన్మానం చేశారు. అనంతరం మండల పిఆర్టియు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సంధ్యాల వినోద్, నల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వుల్లేందుల సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు సంద సైదిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి విజయ్, ఎస్ఎంసి చైర్మన్ శాంసన్, వెంకటమ్మ, మట్టయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి

రామిణి రమేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రామన్నపేట

కాంగ్రెస్ నాయకులు రామిణి రమేష్ జన్మదినం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో కేక్ కట్ చేసి, మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం ఎస్సీ, బీసీ కాలనీ యువకులకు రామిణి రమేష్ క్రికెట్ కిట్లులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, పిఎసిఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, గుత్తా నరసింహారెడ్డి, బత్తుల కృష్ణగౌడ్, ఆకరపరపు మధుబాబు, పూస బాల నరసింహ, మహమ్మద్ నాసర్, జెల్ల వెంకటేష్, కేశవదాసు వెంకటేశం, మండల కాంగ్రెస్ నాయకులు కోట సుధాకర్, మోటె రమేష్, మహమ్మద్ అక్రం, కొమ్ము శేఖర్, క్యైరం కొండ నందు, గొలుసుల ప్రసాద్, గురు శివ, మొహమ్మద్ మహబూబ్ అలీ, లవణం సాయి, మహమ్మద్ అజార్, శ్రీకాంత్, మొహమ్మద్ రిజ్వాన్, లెంకల ప్రవీణ్, చింతల కృష్ణ, గాదే సురేష్, చోల్లేటి పాండురంగ చారి, నందకుమార్ సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

పగడాల రాజు చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మున్నూరు కాపు సంఘం సభ్యులు, 327 విద్యుత్ ఉద్యోగి పగడాల రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆలేరు పట్టణంలో గురువారం నివాసం వద్ద దశదిన కర్మ సందర్భంగా, మున్నూరు కాపు సంఘం సభ్యులు, 327 విద్యుత్ ఉద్యోగులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యేలుగల అంజయ్య, సభ్యులు తోట మల్లయ్య, అమ్రి ఉపేందర్, ఎలుగల పాపయ్య, యేలుగల కుమారస్వామి, ఎలుగల నరేందర్, ఎలుగల వెంకటేష్, ఎలుగల రాజు,పగడాల బాల కుమార్,విద్యుత్ యూనియన్ 327 సభ్యులు సతీష్‌రెడ్డి, రమేష్ కుమార్, శ్రావణ్ కుమార్, శేఖర్, రామచంద్రారెడ్డి, మిత్రులు ద్వారపు రమణ, కొండల్, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం


తుర్కపల్లిలో..

నవతెలంగాణ-తుర్కపల్లి

కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో రైతుల కలసి సంబరాల్లో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు. చౌరస్తా నుండి రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆలేరు నియోజకవర్గం రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తున్నదని తెలిపారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో తమ ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఏ ఏడి సురేష్ తాసిల్దార్ దేశ నాయక్ ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్ వ్యవసాయ శాఖ ఏ పిడి పద్మావతి ఏవో దుర్గేశ్వరి పిఏసిఎస్ చైర్మన్ నరసింహారెడ్డి నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి గుడిపాటి మధుసూదన్ రెడ్డి దానవాత్ శంకర్ నాయక్ చాడ భాస్కర్ రెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు చైతన్య మహేందర్ రెడ్డి వివిధ మండలాల నాయకులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: రైతన్నకు రుణ విముక్తి, తెలంగాణ ప్రగతికి నాంది అని రుణమాఫీ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు. బొమ్మలరామారం మండలంలోని మల్యాల గ్రామంలో రైతులతో

• ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

రుణమాఫీ సంబరాల్లో పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికే సాధ్యం అన్నారు. పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం నెలన్నర రోజుల్లోనే చేసి చూపించిందని అన్నారు. ఏక కాలంలో రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసుకుంటున్న శుభసందర్భం ఇది అన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆలేరు నియోజకవర్గం రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు మన్నెం నరేందర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ బాల్ నర్సయ్య, ఏవో పద్మ, ఆంజనేయులు,యువజన ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్, బొబ్బిలి నర్సిరెడ్డి, మండల అధ్యక్షులు రామిడి శ్రవణ


బొమ్మలరామారంలో..

ప్రసాద్ రెడ్డి, రాంపల్లి మహేష్ గౌడ్, రాజేష్ పైలెట్, తిరుమల కవిత వెంకటేష్, లక్ష్మీ నరసయ్య హేమంత్ రెడ్డి,శ్రీహరి నాయక్, మేడిపల్లి గ్రామ శాఖ సుర్వి బిక్షపతి గౌడ్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంత్ ముదిరాజ్, నేలుట్ల వెంకటేష్, నాగరాజ్, సిద్ధిగోని సుదర్శన్ గౌడ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా, 6 గ్యారెంటీ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గురువారం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూ.2 లక్షలలోపు రైతుల ఋణమాఫీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని రైతు వేదిక వద్ద రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. అనంతరం మాజీ ఎంపీపీ గంధమల అశోక్ మాట్లాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు కే వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు సంపూర్ణంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్, మామిడాల అశోక్, మామిడాల అంజయ్య, పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం, మండల వ్యవసాయ అధికారిని దీప్తి, ఏఈఓ లు చిమ్మి శివకుమార్, శాలిని, స్నేహ, రాకేష్, నాగార్జున, మాజీ సర్పంచ్లు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, పిల్లల మరి శంకరయ్య, వంగాళా శ్రీశైలం,మాజీ మార్కెట్ చైర్మన్ జూకాంటి శంకర్, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టం విజేందర్‌రెడ్డి, నాయకులు గాదె సోమిరెడ్డి, గాజుల వెంకటేశ్, తుంగ కుమార్, మావిడాల నరసింహులు, చిరబోయిన జగతయ్య, దశరథ, మోరిగాడి రమేష్, కిష్టయ్య పాల్గొన్నారు.



రుణమాఫీని బ్యాంకర్లు పకడ్బందీగా అమలు చేయాలి

• జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రైతు ఆర్థికాభివృద్ధికి, వ్యవసాయ రంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ కార్యక్రమాన్ని బ్యాంకర్లు పకడ్బందీగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే బ్యాంకర్ల ప్రతినిధులకు సూచించారు. గురువారం కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లకు జరిగిన రుణమాఫీ అమలు అవగాహనా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయరంగం బలోపేతానికి, రైతుల ఆర్థిక వికాసానికి వెన్నుదన్నుగా రూ.2 లక్షల రుణ మాఫీ ప్రకటించిందని, అందులో భాగంగా ఈరోజు సాయంత్రం 4.00 గంటలకు మొదటి విడుతగా ఒక లక్ష రూపాయాల వరకు నేరుగా రైతుల ఖాతాలలో జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రైతులకు రుణం భారం కాకూదని, ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇచ్చే అధిక ప్రాధాన్యతే రుణమాఫీ కార్యక్రమమని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, ఇతర రుణాలకు రుణమాఫీ వర్తించదని, అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ వర్తింపచేయాలని సూచించారు. ప్రతి బ్యాంకు ఒక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి అనుమానాలు ఉన్నా నివృత్తి చేయాలని, రుణమాఫీ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుచేయాలని సూచించారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అండగా ఉండి సలహాలు అందించి రుణమాఫీ పథకంలో అర్హత కలిగిన ప్రతి రైతు లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు రుణమాఫీకి సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 08685293312 ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కే అనురాధ, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ప్రవీణ్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

మినీ ఇండోర్ స్టేడియంను పూర్తిచేయాలి

• సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 13వ వార్డులోని మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తిచేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ(ఎం) నాయకులతో కలిసి వారు మినీ ఇండోర్ స్టేడియాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తిచేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అదే విధంగా కస్తూర్బగాంధీ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో 365 మంది విద్యార్థినులు రాత్రి వేళ పడుకోవడానికి ఒకే గది ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కస్తూర్బాగాంధీ పాఠశాలకు అదనంగా మరో బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని, ప్రహరీ నిర్మాణం పూర్తిచేసి విద్యార్థినులకు అసౌకర్యం లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కమిటీ సభ్యులు బత్తుల దాసు, గోశిక కరుణాకర్, భావండ్లపల్లి స్వామి, జటంగి కృష్ణ, గంజి రామచంద్రం, ఏనుగుల యాదయ్య, తొర్పునూరి మల్లేశం, కడెం సత్తయ్య, భావండ్లపల్లి బిక్షపతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అడ్డగూడూరు

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి, మాజి మండల గ్రంధాలయ అధ్యక్షులు పాశం విష్ణువర్ధన్, పోగుల నర్శిరెడ్డి నాయకులు బాబు మహాజన్, గజ్జెల్లి రవి, తాళ్లపెల్లి కృష్ణ, బాలెంల అయోధ్య, పయ్యావుల రమేష్, గూడెపు నరేష్, బాలెంల పరశురాములు, గూడెపు పరమేశం చిత్తలూరి నరేష్, నవీన్ మందుల కిరణ్, బాలెంల మల్లేష్, నవీన్, బాస్కర్ రెడ్డి, బాలెంల బాబు, బాలెంల రామకృష్ణ, పయ్యావుల మస్త్యగిరి, బాలెంల నర్సయ్య, వరిగడ్డి లోకేష్, బోడ చింటు తదితరులు పాల్గొన్నారు.

అమ్మమాట అంగన్వాడీ బాట

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పలు గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం సందర్భంగా గురువారం ర్యాలీలు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. నమిలలో జరిగిన కార్యక్రమంలో ర్యాలీ సామెత అక్షరాభ్యాస కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రమణ పాల్గొని మాట్లాడారు. కుర్రారం అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో ర్యాలీ అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ కోటిరెడ్డి, ప్రైమరీ హెడ్మాస్టర్ సౌజన్య అంగన్వాడీ టీచర్ స్వప్న, ఆయా మౌనిక పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. రేణికుంట గ్రామ అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ గడ్డం



శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ విజయపురం జ్యోతి పాల్గొన్నారు. నమిలలో ర్యాలీ అనంతరం తల్లుల సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, తల్లులు, కిషోర బాలికలు, పిల్లలు పాల్గొన్నారు. అలాగే రేణిగుంట, బేగంపేట, నర్సాపూర్, బసంతాపురం, కాల్వపల్లి, పాము కుంట, కాషా గూడెం, మల్ల గూడెం, బేగంపేట, చల్లూరు, రాజాపేట మండల కేంద్రంలో అంగన్వాడి ర్యాలీలు నిర్వహించటం జరిగింది.

సేఫ్టీ కిట్లు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని మంతపురి గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ దగ్గర రైతులు గౌడ్ సంఘం ఆధ్వర్యంలో గౌడ కాటమయ్య రక్షక సేఫ్టీ కిట్లు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ఎన్నికల కో కన్వీనర్ పల్లె శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌడ్ అన్నల అభ్యున్నతికి పనిచేస్తున్నారన్నారు. రైతు రుణమాఫీ ప్రకటించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి గ్రామ శాఖ అధ్యక్షులు పాలాభిషేకం నోముల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ ఎన్నికల



కో కన్వీనర్. పల్లె శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రక్షక సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు లోడె చిన్న మల్లయ్య, మధుసూదన్ రెడ్డి, రాజాలు, నరసయ్య, బిట్కూరు మల్లయ్య, ఐలి శ్రీను, ఐలినర్సింలు, భాస్కర్, లింగం, సిద్దులు, కొట్టురి సిద్దులు, గుమ్మడి సత్తి, సోములు, పల్లెబాలరాజు గౌడ్ రైతు సోదరులు పాల్గొన్నారు.



ఉద్యోగుల బదిలీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతున్న కౌన్సిలింగ్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే హాజరై పరిశీలించారు. రెవెన్యూ శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, జిల్లా పంచాయతీ శాఖ, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ శాఖలకు సంబంధించి 187 మంది ఉద్యోగులకు కౌన్సిలింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి బెన్శాలోమ్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్ అధికారులు పాల్గొన్నారు.

21న ప్రగతిశీల ఆటో మోటార్స్ వర్కర్స్ ఫెడరేషన్ 5వ మహాసభ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జులై 21న ఇల్లెందులో జరిగే తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటారు వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్‌టి యు) తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఆలేరు మండల కేంద్రంలో గురువారం సిద్దేశ్వర స్వామి టాటాఏస్ డ్రైవర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్లు విడుదల చేసి ఆ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి ఉప్పలయ్య మాట్లాడారు. మహాసభ విజయవంతం చేయాలని అన్ని రంగాల మోటారు కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్, టాటా ఏస్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు కొరుటూరి బాలరాజు, మారగాని మధు,చిమ్మి వెంకటేష్,చిమ్మి బాలకృష్ణ, పుప్పాల రాజేష్, గణపురం మహేష్, పుప్పాల బీరప్ప, కందుల పరశు రాములు, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు పాకాల నరేష్ పాల్గొన్నారు.



ఆర్టీసీ డిపో కోసం స్థల పరిశీలన

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపాలిటీలో ప్రతిపాదనలో ఉన్న ఆర్టీసీ డిపో కోసం ఆర్టీసీ అధికారులు గురువారం స్థల పరిశీలన చేశారు. ఆర్టీసీ నల్లగొండ డిప్యూటీ ఆర్ఎం మాధవి, గుట్ట డీఎం శ్రీనివాస్, సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి మున్సిపాలిటీలోని గుండాల రోడ్డు, తిరుమలగిరి రోడ్డు, నార్కట్ పల్లి రోడ్డులో నాలుగైదు చోట్ల అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమితో పాటు ఇతర అనువైన స్థలాలను పరిశీలించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మోత్కూరులో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని ఇటీవల సీఎంతో పాటు మంత్రి, ఆర్టీసీ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేసి కోరిన నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు డిపోను ప్రతిపాదనలోకి తీసుకుని స్థల పరిశీలన చేస్తున్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఇటీవల గంధమల్ల నర్సమ్మ అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబానికి గురువారం రఘునాథపురం మాజీ యంపీటీసీ బుడిగే రేణుకపెంటయ్యగౌడ్ ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చల్లురు పోషయ్య, కలకుంట్ల సంపత్, చల్లూరు బానులు పాల్గొన్నారు.లి ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు.

ప్రకాశం శర్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-మోత్కూర్



ప్రకాశంశర్మ ఆశయ సాధనకు నేటి యువత మతోన్మాద విదానాలపై పోరాటలకు సిద్ధం కావాలని, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం ప్రకాశం శర్మ 8వ సంస్మరణ సభ బుజిలాపురం గ్రామంలో మాంద్ర చంద్రయ్య, కూరపాటి రాములు, అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాటి తెలంగాణ పోరాట స్ఫూర్తినీ, నేటి యువత కొనసాగించాలని, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, ప్రజా చైతన్యంతో రజాకార్లను తరిమికొట్టి, పేదలచేత బందూకులు పట్టించి, బానిసత్వ నిర్మూలన కోసం, ఉద్యమాలు నిర్వహించిన ఘనత, వీరతెలంగాణ విప్లవ పోరాటానికి ఉందని అన్నారు. గ్రామాలలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టపరచి, ప్రజా సమస్యల పరిష్కార వేదికగా, ప్రతి కార్యకర్త, దృడసంకల్పంతో, అమరుల ఆశయ సాధన కోసం కృషి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, పార్టీ సీనియర్ నాయకులు, రైటీర్డ్ ప్రిన్సిపాల్ మోత్కూర్ నరహరి శర్మ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, మోత్కూర్ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రాచకొండ రాములమ్మ, ఆత్మకూరు మండల కార్యదర్శి వేముల బిక్షం, అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, సత్యనారాయణ, చింతల కృష్ణారెడ్డి, దడిపల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

కక్కిరేణి గ్రామ సమస్యలు పరిష్కరించాలి



• సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామంలో సంవత్సరాల తరబడి అపరిష్కృతంగా పేరుకుపోయిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలపై నిర్వహించిన సీపీఐ(ఎం) పోరుయాత్రలో భాగంగా గురువారం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలసి గ్రామంలో పలు వీధులను పరిశీలన చేసి సర్వే నిర్వహించి మాట్లాడారు. కక్కిరేణి నుండి రామన్నపేట, మాంద్ర, పిల్లిగూడెం, అక్కేనపల్లి, ఎన్నారం వెళ్ళే రహదారులు గుంతలమయంగా మారి ప్రయాణాలు నరకప్రాయంగా మారాయన్నారు. కక్కిరేణి నుండి రామన్నపేట వరకు బీటీ రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, ఆర్.టి.సి బస్సు సర్వీసు లేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. నూతనంగా నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో, నాసిరకం పనులతో మెట్లు, రీలింగ్ కూలిపోయి ప్రమాదకరంగా మారిందన్నారు. నీటి ట్యాంకు శుద్ధి చేయాలన్నా చేయలేని పరిస్థితి ఉందని, అదేవిదంగా 8వ వార్డులో రెండో సారి సీసీ వేసిన మళ్ళీ రోడ్డుపై మురుగు నీరు నిలిచి దోమల విహారంతో పరిసర గృహాల వారు రోగాల భారిన పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. 2017 సం.లో కోటి తొంబై లక్షలతో నిర్మించిన ఆసీఫ్ నహర్ కాల్వపై వంతెన 7 సంవత్సరాలైనా ప్రారంభానికి నోచుకోలేదన్నారు. అంగన్ వాడీలకు సొంత భవనాలు లేక ఇతర భవనాల్లో కాలమెల్లదీస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్యం లోపించి పరిపాలన పడకేసిందని వెంటనే అధికారులు గ్రామంలో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటి సభ్యులు వేముల సైదులు, శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య, నాయకులు శివ కుమార్, సురేష్, పూలమ్మ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లను చేతి వృత్తి కళాకారులుగా గుర్తించాలి

• జిల్లా ఫొటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి

నవతెలంగాణ-భూధాన్ పోచంపల్లి

ఎలాంటి షరతులు లేకుండా ఫొటోగ్రాఫర్‌లందరికీ వ్యాపారాభివృద్ధి కోసం ముద్ర రుణాలు అందించాలని, 50 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్‌కి పెన్షన్ అందించి, బీమా కల్పించాలని ఫొటోగ్రావర్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమిలి మాధవరెడ్డి అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘాలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను ఫోటోగ్రాఫర్లకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దీంతోపాటు ఫోటోగ్రాఫర్లు అంత ఎప్పటికప్పుడు నూతన నైపుణ్యాలను ద్వారానే వృత్తిలో మనుగడ ఉంటుందని తెలియజేశారు. ఫోటోగ్రాఫర్ల సమస్యల కోసం తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భోగ చంద్రశేఖర్ మండల అధ్యక్షులు దోర్నాల గణేష్, ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, కేమ విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శి మక్తల కృష్ణ, సహాయ కార్యదర్శి మాచర్ల కృష్ణానంద, కోశాధికారి రవ్వ నవీన్, గౌరవ సలహాదారులు దోర్నాల మధుసూదన్, కార్యవర్గ సభ్యులు చెరుపల్లి గణేష్, సిద్దేశ్వర్, ఎరవల స్వామి, గోదాసు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాడి ఉత్సవాలకు బయలుదేరిన రాజాపేట బృందం

నవతెలంగాణ-రాజాపేట

మార్కుక్ ఆశ్రమంలో జరుగుతున్న ఆశాడి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం రాజపేట శాఖ బృందం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో రాజపేటలో ప్రదర్శనగా ప్రత్యేక వాహనాలలో మర్కుకుక్ ఆశ్రమానికి వెళ్లి ఆలయ దర్శనం అనంతరం భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదరాసుపల్లి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు సారథ్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శేఖర్, శ్రీను, దామోదర్, మఠం ఆలయ అర్చక స్వాములు రామేశ్వర్ దాస్ మహంత్, బెజుగం శ్రీనివాసులు, డాక్టర్ చంద్రశేఖర్, సత్యనారాయణ, భద్రప్ప, ఉపేందర్, రామచంద్రారెడ్డి, సుదర్శన్, బాలకృష్ణన్, జగదీశ్వర్, శేఖర్, రమేష్, ఎక్కలదేవి సోమరాజు, పార్వతి నంగునూరు జగదాంబ, బిర్రు లక్ష్మి, బల్ల వరలక్ష్మి, కటకం ప్రణవి, వేముల మేఘమాల, బిర్రు అమృత, ఆడెపు కవిత, పరమేశ్వరి, బేబీ, చామకూర అరుణ, జయశ్రీ, పబ్బోజుశ్రీగిరి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | జులై 19, 2024 | www.navatelangana.com

కాలువ పూడికతీత పనులు

- తిరిగి 20న తాగునీటి పునరుద్ధరణ
- ఈఈ మిషన్ భగీరథ ఏ.అరుణాకర్ రెడ్డి,గ్రిడ్ డివిజన్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పాలేరు జలాశయం నందు చిల్పకుంట్ల అలాగే చందుపట్ల నీటి శుద్ధి కేంద్రాలకు నీటిని అందించే కాలువ యొక్క నీటిమట్టం కనీస స్థాయికి పడిపోవడం వల్లదాని పూడికతీత పనులు ఈనెల 18, 19 తేదీల్లో జరుగుతున్నాయని మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.పాలేరు చిల్పకుంట్ల పరిధిలోని 168 గ్రామాలు(నూతనకల్ 33,మద్దిరాల 27, తుంగతుర్తి 48, నాగారం 21, జాజిరెడ్డిగూడెం 39) మరియు చందుపట్ల పరిధిలోని 185 గ్రామాలు(సూర్యాపేట 30, చివ్వెంల 69, మున్సిపాలిటీ విలీన గ్రామాలు 24, ఆత్మకూరు(%ం%) 58, మోతె 4)లకు మిషన్ భగీరథ నీటిని నిలిపి వేయడం జరిగింది. మరల 20 వ తేదీన పునరుద్దరించబడుతుందని, ఆయా గ్రామాల ప్రజలు సహకరించగలరని తెలిపారు.

సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో 5 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందిమల్ల శిశుపాల్ రెడ్డి, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, బట్టు ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్షల లోపు రుణాలన్నీ మాఫీ

- సోమవారం నాటికి ఖాతాలో జమ చేయాలి
- మొత్తాన్ని ఇతర లోన్లకు జమ చేయకూడదు
- వారం పాటు రుణాల రెన్యువల్ డ్రైవ్
- సమస్యల నివృత్తికి 7288800023 ఏర్పాటు
- కలెక్టర్ నారాయణ రెడ్డి
- 15811.91 కోట్ల తో 2024- 25 వార్షిక రుణ ప్రణాళిక విడుదల



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సోమవారం నాటికి లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులందరి రుణమాఫీ మొత్తం వారి ఖాతాలలో జమ చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి బ్యాంకర్లను కోరారు. గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీకి సంబంధించి ఈనెల 15న జీవో జారీ చేయడం జరిగిందని, 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలు పొందిన రైతుల రుణాలు మాఫీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా ముందుగా గురు, శుక్రవారాలలో లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతుల ఖాతాలలో పంట రుణమాఫీ మొత్తం జమ చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదని తెలిపారు. అందువల్ల బ్యాంకర్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సోమవారంలోపు లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకొన్న రైతులందరి రుణాలను మాఫీ చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ మొత్తాన్ని ఇతర లోన్లకు జమ చేయకూడదన్నారు. రుణమాఫీ పొందిన రైతులందరికీ తిరిగి బ్యాంకు రుణాలను రెన్యువల్ చేయాలని ఆదేశించారు. వచ్చే సోమవారం నుండి వారం రోజులపాటు రుణాల రెన్యువల్ డ్రైవ్ నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. పంట రుణమాఫీకి సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకుగాను జిల్లా స్థాయిలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రైతులు ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్ 7288800023కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. జిల్లా సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సైతం ఫిర్యాదుల పరిష్కారం కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

453 కోట్లు ఒకేసారి జమ...

జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులు జిల్లాలో 83,000 మంది ఉన్నారని, ఇందుకుగాను ప్రభుత్వం 453 కోట్ల రూపాయలు ఒకేసారి వారి ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. రుణాలు పొందిన రైతుల జాబితాను ఇదివరకే బ్యాంకులకు పంపించడం జరిగిందని, మండల వ్యవసాయ అధికారుల ద్వారా రైతులందరికీ గ్రామాలలో సమాచారాన్ని అందజేసినట్లు తెలిపారు.

యూనిట్ల గ్రౌండింగ్ పై సమావేశం...

అనంతరం బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసే యూనిట్ల గ్రౌండింగ్ పై సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం శ్రామిక్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలలో 6479 కోట్ల రూపాయల రుణాల లక్ష్యానికి గాను, 7417 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చి 115 శాతాన్ని లక్ష్యాలను సాధించడం జరిగిందని, ప్రత్యేకించి పంట రుణాల కింద 95 శాతం రుణాల లక్ష్యాలను సాధించామని, సూక్ష్మ చిన్న, మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ కింద 300 శాతం లక్ష్యాలుసాధించామని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రాధాన్యత, ప్రాధానయేతర రంగాలలో 200 శాతం లక్ష్యాలను సాధించామని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి బ్యాంకర్లు ఇస్తున్న సహకారం పట్ల అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకుల అనుసంధానంతో ఇచ్చే రుణాలలో నల్గొండ జిల్లాలో 260 కోట్ల రూపాయల రుణాలను ఇచ్చి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండడం పట్ల ఆయన అభినందించారు. ఆగస్టు మొదటి వారం నాటికి సబ్సిడీ పొందిన లబ్ధిదారులందరూ యూనిట్లు పొందే విధంగా చూడాలని, ఒకవేళ ఎవరైనా లబ్దిదారు సహకరించనట్లైతే రెవెన్యూ రికవరీ చట్టం కింద సబ్సిడీ మొత్తాన్ని తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఆస్పత్రులు, విద్యాసంస్థలకు సహకారం అందించాలి...

బ్యాంకర్లు వైద్య, ఆరోగ్యం, విద్య రంగాలలో సామాజిక బాధ్యత కింద సహకారం అందించాలని, ఇందులో భాగంగా ఆస్పత్రులు, విద్యాసంస్థల నిర్వహణకు ముందుకు రావాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ విషయమై ప్రతి బ్యాంకు ఆసుపత్రి లేదా ఒక విద్యాసంస్థను దత్తత తీసుకొని నిర్వహణ చేసేలా ప్రణాళిక రూపొందించాలని, వారంలో అన్ని బ్యాంకుల ద్వారా సిఎస్ఆర్ కింద చేపట్టే పనుల జాబితా రూపొందించి పని ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఎల్డిఎం శ్రామిక్ ను ఆదేశించారు. డిఆర్డిఓ నాగిరెడ్డి, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ ఆలీముద్దీన్, నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్, ఆర్బిఐ ఏజీఎం సాయి తేజ రెడ్డి మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ 15811.91 కోట్ల రూపాయల అంచనాలతో రూపొందించిన 2024- 25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ సమావేశానికి వివిధ బ్యాంకుల నియంత్రణ అధికారులు, కో-ఆర్డినేటర్లు, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు.

అర్బన్ కాలనీ రైల్వే బ్రిడ్జి మోరీ డిజైన్ మార్చాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



భువనగిరి మున్సిపల్ కేంద్రంలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన అర్బన్ కాలనీలో ప్రస్తుతం నిర్మిస్తున్న డ్రెయినేజీ మోరి నిర్మాణాన్ని డిజైన్ మార్చి ప్రజలకు భవిష్యత్తులో ఉపయోగపడేలా నిర్మించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మోరీ నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం వారు మాట్లాడారు. భారతదేశంలోని అతిపెద్ద కాలనీగా గుర్తింపు తెచ్చుకున్న అర్బన్ కాలనీ అనేక సమస్యలకు నిలయంగా మారిందని, అర్బన్ కాలనీ నుండి భువనగిరి కేంద్రానికి రావడానికి గల రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద నూతనంగా నిర్మిస్తున్న మోరి నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి డిజైన్ మార్చి భవిష్యత్తులో కాలనీ ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది జరగకుండా నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అర్బన్ కాలనీ నుండి భువనగిరి కేంద్రానికి రావడానికి ప్రత్యామ్నాయంగా రైల్వే అండర్ బ్రిడ్జి ద్వారా వెసులుబాటుగా ఉన్నది. రాత్రి సమయాల్లో ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చినప్పుడు సమయభావంతో తొందరగా వెళ్లడానికి అట్టి రోడ్డు కాలనీవాసులకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం వేస్తున్న మోరి ద్వారా వర్షాకాలంలో కాలనీ నీళ్లు మొత్తం రోడ్డుపై చేరి భువనగిరి నుండి వరంగల్ వెళ్లే రహదారి పైకి వచ్చి వాహనదారులకు, కాలనీ ప్రజలకు అనేక ఇబ్బందులు జరిగే అవకాశం ఉన్నది. దాదాపు ఒకటవ వార్డు, 15వ వార్డు, 16వ వార్డుకు సంబంధించిన డ్రైనేజీ నీళ్లు మొత్తం అట్టి మోరి ద్వారానే బయటికి రావాలి దాన్ని గమనించకుండా అనుభవం లేని ఇంజనీర్లతో సలహా తీసుకొని నిర్మాణాన్ని చేపట్టడం వల్ల భవిష్యత్తులో కాలనీ ప్రజలు వాహనాదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నిర్మిస్తున్న డ్రైనేజీ మోరి పనులను నిలిపివేసి ప్రత్యామ్నాయంగా మోరీ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రియాజ్, తరుణ్, సాజిద్, విక్రమ్,పవన్, సంజయ్ పాల్గొన్నారు.

మా భూములు మాకే ఉండాలి



- పోలీస్ బెటాలియన్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- తహశీల్దార్ కార్యాలయం ఎదుట బాధిత రైతుల ధర్నా

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలోని సర్వే నెం.255 లోని ప్రభుత్వ భూమిలో ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన పోలీసు శిక్షణ శిబిరం (బెటాలియన్ క్యాంప్) నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బాధిత రైతులు గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలోని 255 సర్వే నెంబర్లోని ప్రభుత్వ భూమిలో 70 ఏళ్ల నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన కుమ్మర, యాదవ్, బంటు, బోయ సామాజిక వర్గాలకు చెందిన పేదలతో పాటు ఎస్సీ, ఎస్టి లంబాడా సామాజిక వర్గాలకు చెందిన పేదలు పట్టా సర్టిఫికెట్లు పాసుబుక్కులు కలిగి ఉండి ఈ భూములను చదును చేసుకుని సాగు చేసుకుంటు తమ కుటుంబాలను పోషించుకుంటున్నార న్నారు. ఇందులో అనేకమంది రైతులకు ఆన్లైన్ పాస్బుక్కులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు ఇటీవల పోలీస్ శిక్షణ ఏర్పాటుకు కేటాయించడం సరికాదన్నారు. శాంతిభద్రతల కోసం పనిచేసే పోలీసులకు మేము వ్యతిరేకం కాదన్నారు. మేము సాగు చేసుకుంటున్న భూముల్లో మాత్రమే పెట్టొద్దంటున్నామన్నారు. ప్రభుత్వం మరోచోట పోలీసు శిక్షణ కేంద్రానికి స్థలం కేటాయించాలని కోరారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తగిన చొరవ తీసుకుని సర్వేనెం.255 ఏర్పాటు చేయదలచిన పోలీసు శిక్షణ శిబిరాన్ని మరోచోటికి మార్పించాలని డిమాండ్ చేశారు.లేకుంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే తమ నిర్ణయాన్ని రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్,మునుగోడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయినట్లు బాధ్యత రైతుల పేర్కొన్నారు.పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కృష్ణకు అందజేశారు.తెలంగాణ బిక్షం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసచారి,సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,పిఎన్ఎం రాష్ట్ర నాయకులు కే శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ నర్రి నరసింహ, ఎమ్మార్పీఎస్ నాయకులు వలిగొండ యాదయ్య, వివిధ పార్టీల నాయకులు వీరమల్ల యాదయ్య, దుర్గం గోపాల్, బొడ్డుపల్లి గాలయ్య, బాధిత రైతులు చిలువేరు అంజయ్య, ఉబ్బు రాములు, ఉబ్బు ఎల్లయ్య, మెగావత్ నరసింహ, చిలువేరు నరసింహ, చిలువేరు ముత్యాలు, చిలివేరు పెంటయ్య,చిలువేరు వెంకటేశం, పులమోని బిక్షపతి, చిలువేరు నారయ్య, చిలువేరు కృష్ణయ్య ఉన్నారు.

6 గ్యారంటీల అమలుతోనే పార్టీలో చేరికలు



- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను ఆరు నెలల వ్యవధిలోనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలు అన్నారు. గురువారం స్థానిక వైట్ హౌజ్ లో ఆత్మకూర్ ఎస్ మండలంలోని మంగలి తండా మాజీ సర్పంచ్, బీ ఆర్ ఎస్ నాయకులు లూనావత్ నాగరాజు తో పాటు 50 మంది కార్యకర్తలు, నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో కృష్ణ, అమ్ము, కీర్య నాయక్, గణేష్, డి సైదులు, శ్రీను, కాళు, సైదులు తోపాటు మరో 50 మంది కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, మద్ది సుధాకర్ రెడ్డి, ఎలిమినేటి రమేష్, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, తన్నీరు చిన్న నరసయ్య, దవుడ, ఎల్ రామ్మూర్తి, కాలు,నరేందర్ నాయుడు. పాల్గొన్నారు.



మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్ర తొలి విద్యుత్ శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత సూర్యాపేట శాసన సభ్యులు జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను తుంగతుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో ఘనంగా కేకు కట్ చేసి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో నాయకులు తునికి సాయిలు,మల్లెపాక వెంకన్న,చింతకుంట్ల మనోజ్, తడకమళ్ల రవి కుమార్,అంగోతు నరేష్,లాకావత్ యాకూ నాయక్, గోపగాని శ్రీనివాస్,వెంకటేష్ సాయికిరణ్,మల్లేశ్ శ్యామ్,అకారపు మనోజ్,గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణ పై ప్రజలు చైతన్యవంతం కావాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



డ్రగ్స్ నివారణ పై ప్రజలు చైతన్యవంతం కావాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రఘువీర్ రెడ్డి, ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని సూచించారు. ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న అత్యంత భయంకర వ్యసనం అన్నారు. దీని తరిమికొట్టాల్సిన బాధ్యత యువత విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్ తో విచక్షణ కోల్పోతారని ఏం చేస్తున్నారో కూడా వారికి తెలియదని అన్నారు. డ్రగ్స్ మాఫియా యువతను టార్గెట్ చేసుకునే చాప కింద నీరులో తమ వ్యాపారాన్ని విస్తరిస్తుందని తెలిపారు. అదేవిధంగా పిల్లల ప్రవర్తన పై ఎల్లప్పుడూ నిఘా ఉంచాలని, అనుమానం వుంటే పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు.ఈ కార్య క్రమం లో ప్రిన్సిపాల్ సునీత, ఇతర టీచర్లు, 300 మంది విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీఓ మహ్మద్ ఆఫీజ్ ఖాన్

నవతెలంగాణ-పెద్దవూర



ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమమని, ప్రజలు ప్రతి సోమవారం మండల కేంద్రం లోని ప్రజాపరిషత్ కార్యాలయం లో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీఓ మహమ్మద్ ఆఫీజ్ ఖాన్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల స్థాయి ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరిస్తున్నా మని తెలిపారు. ప్రజా పాలనకు సంబంధించి ప్రజా పాలనకు అప్లికేషన్ చేసుకొని ఉండి కరెంట్ బిల్లులు జీరో రానివారు,మరియు గ్యాస్ సబ్సిడీ రానివారు, ప్రజా పాలనా రశీదు, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, రేషన్‌కార్డు, కరెంట్ బిల్లు స్లిప్, గ్యాస్ బుక్ తీసుకొని మండల పరిషత్ కార్యాలయం అప్లికేషన్ అప్‌డెట్ చేసుకోగలరని కోరారు.

కల్లుగీత వృత్తి ఆధునీకరణకు నిపుణులతో అధ్యయన కమిటీ వేయాలి

- చౌగాని సీతారాములు కల్లగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-హాలియా



పెరుగుతున్న టెక్నాలజీకి అనుకూలంగా కల్లుగీత వృత్తిని ఆధునీకరణకు నిపుణులతో అధ్యయన కమిటీ అసవరమని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు కోరారు. గురువారం ఆ సంఘం అనుముల మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్లుగీత వృత్తి పట్ల అవగాహన లేని గత ప్రభుత్వాలు మద్యాన్ని ఆదాయ వనరులు గా చూస్తూ గీత వృత్తిని భ్రష్టు పట్టించారని దుయ్యబట్టారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. కల్లును శీతల పానీయంగా అభివృద్ధి చేయాలని, ఫెడరేషన్‌కు నిధులు కేటాయించి కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆదరణ పథకం ప్రవేశపెట్టి గీత కార్మికులందరికీ ఉచితంగా ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని పేద గీత కార్మికులకు ఉచితంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆ సంఘం ఉపాధ్యక్షులు కాసాని సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేములకొండ పుల్లయ్య, సంఘం మండల కార్యదర్శి నర్సింగ్ సైదులు, చెదురుపల్లి రాములు, కాట్నం పరమేష్, వినుకొండ శ్రీను, పెద్ది కృపాకర్, వడ్డేగోని యాదయ్య కల్లుగీత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మించాలి



- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి

నవతెలంగాణ-వలిగొండ

వలిగొండ చెరువు కట్ట నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్ళు రోడ్డుకు సిసి రోడ్డు మంజూరు చేసి వెంటనే నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు కూర శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా వలిగొండ చెరువు కట్ట నుండి రైల్వే స్టేషన్ కు వెళ్లే గుంతల మయమైన మట్టి రోడ్డును సీపీఐ(ఎం) బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి కూర శ్రీనివాస్‌లు మాట్లాడుతూ నిత్యం వందలాది మంది వలిగొండ పట్టణానికి చెందిన రైతులు తమ పంట పోలాలకు వెళ్లడానికి, లింగరాజు పల్లి గ్రామానికి చెందిన ప్రయాణికులు ప్రయాణం చేయడానికి ధాన్యం మార్కెట్లోకి తీసుకురావడానికి అనువుగా ఉన్న ఈమట్టి రోడ్డు పూర్తిగా గుంతల మయమై రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం స్థానిక భువనగిరి ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి సీసీ రోడ్డును మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని కోరారు అదేవిధంగా వలిగొండ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు కొండూరు సత్తయ్య, ఎండి షహీద్, రైతులు మైసోళ్ల కిష్టయ్య, రవి, నరేందర్ లు పాల్గొన్నారు.



దుస్తులు, నోట్ బుక్స్ పంపిణీ

శాలిగౌరారం :లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని శాలిగౌరారం మార్కెట్, శాలిగౌరారం ప్రాథమిక, మనిమద్దె ప్రాథమిక, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు దుస్తులు, నోట్ బుక్స్, పెన్నులు పెన్సిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ ప్రతినిదులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యశించి మంచి పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో దాత లయన్ ఎర్ర శంబులింగారెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డెంకల సత్యనారాయణ, మారోజు వెంకటాచారి,కోశాధికారి వడ్లకొండ బిక్షం, ఉపాధ్యక్షులు రాపాక రాజు,చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, దాచావరం జగదీష్ బాబు, గండూరి విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాలు ముషం శ్రీనివాస్, డప్పు సోమనర్సయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష రుణమాఫీ పట్ల సంబరాలు

నవతెలంగాణ-నూతనకల్



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయడం పట్ల రైతులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం మండల పరిధిలోని తల్లాసింగారం గ్రామంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రైతులు ,ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి లక్ష రూపాయల రుణమాఫీని విడుదల చేసి రైతు ఖాతాలో వేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత, మాజీ జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి ఎంపీటీసీలు పన్నాల రమమల్లారెడ్డి తండు రేణుక శ్రీనివాస్ మాజీ సర్పంచులు గుర్రం సత్యనారాయణ, మరాఠీ రామస్వామి తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపెల్లి అంజయ్య మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ గోరుగంటి రామ్ కిషన్ రావు చురకంటి చంద్రారెడ్డి పగిలి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి బలరాం మృతి తీరని లోటు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని తాళ్ల వెల్లంల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా పూర్వ అధ్యక్షులు నల్లబెల్లి బలరాం గురువారం మృతిచెందాడు. ఆయన మృతి పట్ల యూటీఎఫ్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుకుడాల గోవర్ధన్ తీవ్ర సంతాపాన్ని తెలిపారు. బలరాం సుదీర్ఘకాలం నల్లగొండ ఉమ్మడిజిల్లా అధ్యక్షులుగా, గౌరవాధ్యక్షులుగా పనిచేసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేశారన్నారు .ఐక్య ఉద్యమాలకు నాయకత్వం వహించి , 1992 లో జిల్లాలో ప్రారంభమైన అక్షరాస్యత ఉద్యమంలో పాల్గొని గ్రామీణ ప్రాంత ప్రజలకు చదువు యొక్క ప్రాముఖ్యతను తెలిపారని పేర్కొన్నారు.

5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

శుక్రవారం | జులై 19, 2024 | www.navatelangana.com

బీమా చెక్కు అందజేసిన నాగబాబు



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

ప్రతి జనసైనికుడికి వీర మహిళలకు భరోసా కల్పించడమే ధ్యేయంగా జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ నాయకులకు బీమా సదుపాయం కల్పించిన గొప్ప వరమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు హైదరాబాద్ జనసేన పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. జనసేన మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి మాట్లాడారు. జనసేన క్రియాశీలక సభ్యులు సంఘం చంద్రశేఖర్ చౌటుప్పల్‌లో ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున బీమా చెక్కులను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, రాధ రాజలింగం మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ గోకుల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

మురుగు కాలువలు, సీసీ రోడ్లు నిర్మించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-మోత్కూర్

సుందరయ్య కాలనీ లో తక్షణమే మురికికాల్వలు, సీసీ రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా గురువారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండి జహంగీర్ మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడ్డ ఈ సుందరయ్య కాలనీలో ఇక్కడ ఉన్న పాలకవర్గం ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఇంతవరకు ఇక్కడ సీసీ, రోడ్ల నిర్మాణం జరగలేదని, అండర్ గ్రౌండ్ మురికి కాలువలు నిర్మించలేదని, లైటింగ్ వసతి లేదని, ఇక్కడ రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇకనైనా మునిసిపల్ అధికారులు చొరవ తీసుకొని వీధి వీధిన సీసీ రోడ్ల నిర్మాణం చేయాలని అన్నారు. డ్రైనేజీ సక్రమంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22, 23న సుందరయ్య కాలనీలో టెంట్లు వేసి నిరాహార దీక్ష చేస్తామని అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఇక్కడ పేదలకు రేషన్ కార్డులు లేవని ఇండ్లు ఇండ్ల స్థలాలు లేవని పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క పని చేయలేదని అందుకే ప్రజలు బీ ఆర్ఎస్ పార్టీని వెనక్కి పంపి ఓడించారని,అన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వచ్చిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు చేసిందితప్ప, ఆచరణ చేయలేదని, అధికారులు తక్షణమే ఈ సుందరయ్య కాలనీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మటూరి బాలరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొల్లుయాదగిరి, పైళ్ల యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్సు, జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, కొంగరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మాట ఇచ్చాం... రుణమాఫీ చేశాం



- లక్ష రుణమాఫీతో నకిరేకల్ నియోజకవర్గంలో 15 వేల మందికి లబ్ది
- ఎమ్మెల్యే వేముల వీరేశం
- ఎమ్మెల్యేకు వ్యవసాయ అధికారులు సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో రైతు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని మాట ఇచ్చాం రుణమాఫీ చేసి చూపించామని నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా గురువారం స్థానిక రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సోనియా గాంధీ రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసే విధంగా ప్రణాళిక రూపొందించారని చెప్పారు. ఆగస్టు 15 వరకు చేస్తామని ప్రకటించి జులై 18న మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణమాఫీ, నెలాఖరులోకి 1,50,000 వారికి ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీ చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ఏర్పాటు చేసిందన్నారు. జులై 18న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో నకరేకల్ నియోజకవర్గంలో 15 వేల మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చెప్పిందే చేస్తుందని చెప్పారు. మండల కేంద్రాల్లో ర్యాలీలు పాలాభిషేకాలతో సంబరాలు చేసుకోవాల్సిన సమయం వచ్చిందని చెప్పారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య మాజీ జడ్పిటిసి సత్తయ్య మాజీ ఎంపీటీసీ. శ్రీనివాస్ రెడ్డి, సైదులు మాజీ సర్పంచులు కొండయ్య స్రవంతి, మల్లేష్ నాయకులు బండ సాగర్ రెడ్డి, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వ్యవసాయ అధికారులు సన్మానం

రైతులకు ఆర్థిక సహకారం అందిస్తూ ఏకకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నందుకు కృతజ్ఞతగా స్థానిక వ్యవసాయ మండల అధికారి ఎడవల్లి గిరిప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధకారులు ఎండి లియాకత్ అలీ, విజయలక్ష్మి ఝాన్సీ, చర్లపల్లి శిరీష ఎమ్మెల్యే వేముల వీరేశం కు శాలువాతో సన్మానించారు. రైతులకు అండగా ఉంటున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



సేవ చేయాలన్నదే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, జిల్లా అధ్యక్షులు బడుగుల

నవ తెలంగాణ-సూర్యాపేట

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా మాజీమంత్రి ,శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పని చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. జగదీశ్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం తో పాటు కేకు కట్ చేసిన అనంతరం వారు మాట్లాడారు. జగదీశ్‌రెడ్డి చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ సేవ కు పాటుపడాలని కోరారు.యువత రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఉపయోగపడి వారి ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ పుట్ట కిషోర్, నాయకులు ఉప్పల ఆనంద్,గండూరి ప్రకాశ్, నెమ్మది భిక్షం,బండారు రాజా,జీడీ భిక్షం, కక్కిరెని నాగయ్య గౌడ్,సయ్యద్ సలీమ్, గోపాగాని వెంకటనారాయణ గౌడ్, సవరాల సత్యనారాయణ, బాల సైదులు గౌడ్,వేణుగోపాల్ రెడ్డి,మట్ట రాజు యాదవ్,సందీప్, దేశగాని శ్రీనివాస్ గౌడ్ , ఎలుగురి రాంబాబు, రాము, ప్రవీణ్, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, కేక్కిరేణి శివ, ప్రభాకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలని వినతి



నవతెలంగాణ-నకిరేకల్

బ్యాంకులో రుణము తీసుకున్న ప్రతి రైతుకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ సీపీఐ(ఎం), రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ జమీరుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల మాట్లాడుతూ రేషన్ కార్డు నిబంధనను తొలగించి రీ షెడ్యూల్ చేసిన రుణాలను కూడా మాఫీ చేయాలని కోరారు. ప్రభుత్వం జీవో నెంబర్ 567 ప్రకారం రైతుల రుణమాఫీ రూపొందించిన నిబంధనలో గల అంశాలను సవరించాలన్నారు. 2018 డిసెంబర్ 9 గడువు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఆకుల భాస్కర్, రైతు సంఘం మండల అధ్యక్షుడు యానాల వెంకట రంగారెడ్డి, పార్టీ మండల కమిటీ సభ్యులు బొడ్డుపల్లి లక్ష్మీ నరసయ్య, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గింజల లక్ష్మి, గాదగోని అంజయ్య, పాలడుగు పరమేష్, జిల్లా ఉపేందర్ పాల్గొన్నారు.

వస్త్రాల నిలువలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- పేదలకు జనతా వస్త్రాలు పంపిణీ చేసి చేనేత కార్మికులకు పని కల్పించాలి
- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

కోట్లాది రూపాయల విలువ కలిగిన వస్త్రాలు రాష్ట్రంలో అమ్ముడుపోక ఇబ్బందులు పడుతున్న చేనేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వమే నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించి ఆకలి చావులు ఆత్మహత్యలను నివారించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తెలిపారు.గురువారం తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరపున చేనేత పవర్లూమ్ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి సమీక్షా సమావేశంలో చర్చించి అమలు చేస్తూ చేనేత పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలని చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్య ర్ కు ఆన్లైన్ లో వినతి పత్రం పంపించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ యారన్ సబ్సిడీ నిధులను వెంటనే విడుదల చేసి (చేనేత మిత్ర) కార్మికుల ఖాతాలలో వేయాలని త్రిఫ్ట్ ఫండ్ (పొదుపు పథకం) నిధులు 11 నెలలుగా పెండింగ్లో ఉన్నవి అవి వెంటనే విడుదల చేసి పెండింగు నిధులు అకౌంట్లో జమ చేస్తూ పథకాన్ని కొనసాగించాలని కోరారు.నేతన్న బీమా పథకాన్ని వయసుతో నిమిత్తం లేకుండా చేనేత, పవర్ లూమ్ కార్మికుల అందరికీ బీమా వర్తింపచేయాలని,రాష్ట్రంలో ఉన్న చేనేత పవర్ లూమ్ కార్మికులందరికీ పని కల్పించి కూలి గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని చేనేత సహకార సంఘాలకు, చేనేత , పవర్ లూమ్ కార్మికుల కు బ్యాంకుల ద్వారా ఇచ్చిన రుణాలన్నీ మాఫీ చేయాలని వారు కోరారు. బతుకమ్మ చీరల తరహా లో జనతా వస్త్రాల కాటన్ చీర ధోతి పేదలకు పంపిణీ చేసి చేనేత కార్మికులకు పని కల్పించాలని కోరారు.

26 నుంచి ఫొటో ఎక్స్‌పో

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఈ నెల 26, 27, 28న హైదరాబాద్లో జరగనున్న ఫోటో ఎక్స్పోను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు దాసరి సాయికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎక్స్పో వాల్ పోస్టర్‌ను విడుదలకు భీమిడి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వాళ్ల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ ఫోటో ఎక్స్పోకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, కుటుంబ భరోసా ఇంచార్జ్ సుదర్శన్, ప్రవీణ్, మలేష్ యాదవ్, పండుగ నాగేష్, పత్య నాయక్, నరసింహ, శ్రవణ్, ప్రశాంత్, గణేష్, బాబు, సాగర్, నవీన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు అభ్యంతరాలు ఉంటే తెలపాలి



- హైవే భూ నిర్వాసితుల సమావేశంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి:భూములు కోల్పోతున్న రైతులకు ఏమన్నా అభ్యంతరాలు ఉంటే తెలపాలని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి సూచించారు. గౌరెల్లి భద్రాచలం హైవే భూ నిర్వాసితుల సమావేశం పోచంపల్లి రైతులతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వ్యవసాయ, వ్యవసాయేతర భూములకు ఎకరానికి రూ.40 లక్షలు, 2022కు ముందు లేఅవుట్ అయిన ప్లాట్లకు 40 శాతం హెచ్ఎండి, లేఅవుట్ 100శాతం నష్టపరియారాన్ని చెల్లిస్తామని తెలిపారు వీటిపై రైతులకు అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు.

గ్రామీణ విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు



- సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గ్రామీణ విద్యార్థులు ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరం కాకూడదనే సంకల్పంతో బస్వాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బెజ్జంకి వెంకట నర్సింహా రెడ్డి జ్ఞాపకార్థం ఆయన వారసులు అందించే మెరిట్ స్కాలర్ షిప్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. గురువారం భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెరిట్ విద్యార్థులకు, గ్రామ మాజీ సర్పంచ్ బెజ్జంకి వెంకట నర్సింహా రెడ్డి వారసులు బెజ్జంకి నరోత్తంరెడ్డి, బెజ్జంకి మాణిక్ రెడ్డి, సామ సుష్మా, కోమటిరెడ్డి స్వప్నలు అందించిన రూ.50 వేల నగదును నలుగురు విద్యార్థులకు (ఒక్కొరికి పన్నెండు వేల ఐదు వందలు) అందజేశారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ పుట్టిన ఊరును, చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం మెరిట్ స్కాలర్ షిప్ లు అందించి, విద్యార్థులను ప్రోత్సహించే దాతలకు ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం దాతలను పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. పాఠశాల హెడ్మాస్టర్ డి. కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కొండ మడుగు బాలమణి, మెరిట్ స్కాలర్ షిప్ దాతలు సామ సుష్మా, కోమటిరెడ్డి స్వప్న, కుమారి రుచిక, గ్రామానికి చెందిన వికలాంగుల హక్కుల నాయకులు మచ్చ ఉపేందర్, మెరిట్ స్కాలర్ షిప్ లు పొందిన విద్యార్థులు చందన, వైశాలి, శ్రవంతి, అభిలాష్ పాల్గొన్నారు.

గ్రూప్2 వాయిదా వేసి పోస్టుల సంఖ్య పెంచాలి

- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ డిమాండ్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని, గ్రూప్ 3 పోస్టుల సంఖ్య పెంచాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ నిరుద్యోగులు గత పది సంవత్సరాల నుండి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే అన్ని రకాల పరీక్షలు డీఎస్సీ, గ్రూప్ 2, గ్రూప్ 3 వరుసగా ఉన్నందున గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేసి డిసెంబర్ నెలలో నిర్వహించాలన్నారు. ఒకేసారి అన్ని పరీక్షలకు నిరుద్యోగులు ప్రిపేర్ కాలేరన్నారు. టీజీ టీఎస్పీ జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలి, నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు ముస్కు రవీందర్, చందు, కావ్యకిరణ్, రావణ్, జోష్న, పావని, ప్రశాంతి, సుచరిత, తదితరులు పాల్గొన్నారు.

మాటిగేషన్ లోన్లు మాఫీ కావాలి



నవతెలంగాణ- చింతపల్లి

మాటిగేషన్ లోను కూడా మాఫీ చేయాలని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ యువ నాయకులు నాదిరి రమేష్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని కురుమేడ్ ఎక్స్ రోడ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆడపిల్లల పెండ్లి కోసం తీసుకున్న మాటిగేషన్ లోన్లు కూడా మాఫీ చేయాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం, పేద ఆడబిడ్డల కోసం , ఎల్లవేళలా పేద ప్రజలకి వెన్నంటే ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉపాధి కల్పించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ మూడు విడతల్లో మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందన్నారు. అదేవిధంగా పేద ఆడపిల్లల కోసం పెళ్లిళ్లు చేయాలంటే కష్టతరంగా మారిందన్నారు. పెళ్లిళ్ల కోసం మాటిగేషన్ లోన్నుళ్లు తీసుకున్నామన్నారు. వ్యవసాయ రుణాలతో పాటు, మాటిగేషన్ రుణాలు కూడా మాఫీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ గౌని జంగయ్య, మాజీ వార్డ్ సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ షఫీ బాబా, చేపూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతును రాజును చేస్తాం

- మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాదిల శ్రీనివాస్

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

రైతు దేశానికీ వెన్నెముకఅన్ని... ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలని దృఢ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థికంగా సహకారం అందిస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాదిల శ్రీనివాస్ అన్నారు. అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రాహుల్ గాంధీ,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బాలు నాయక్, మండల నాయకులు బండి నాగేశ్వరావు,కూరాకుల చిన్న రావయ్యా, బండి నరసింహ రావు,పిల్లి చిరంజీవి, బోడుపల్లి నారాయణ, హనుమా నాయక్, నక్క వెంకటేశ్వర్లు, పాతలోతు వినోద్, సతీష్ రెడ్డి,లాలు నాయక్,మాజీ సర్పంచ్ బాల నర్సయ్య, అనేబోయిన మల్లికార్జున, తదితరులు పాల్గున్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి చెరువు ఏకలక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి చెరువు ఏకలక్ష్మీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి నివాసం ఎదుట ధర్నా చేసిన అనంతరం ఆయన కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆశాలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు ఎగ్జామ్స్ పెట్టి తీసివేసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని దానికి రాష్ట్ర ప్రభుత్వం ఓకే చెప్పడం సరికాదన్నారు. ప్రతి నెల రెండవ తారీఖున పారితోషకం చెల్లించాలని కోరారు. అదేవిధంగా ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు ఆశాలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కవిత, హుస్సేన్, లక్ష్మి ,విజయ, రేణుక పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ పండుగ

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని చెన్నాయిపాలెం గ్రామంలో మాజీ సర్పంచ్ భూక్య నీలా మంజున నాయక్ ఆధ్వర్యంలో గురువారం తీజ్ పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా రావాలని, పంటలు బాగా పండాలని గిరిజన సాంప్రదాయం ప్రకారం తీజ్ ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాలోతు జ్యోతి శీను నాయక్, బానోతు తులసి రామ్, మాలోతు నాగేశ్వరావు, మాలోటు రవీందర్, మేఘ నాయక్, వీరన్న నాయక్, మాంగు నాయక్, మాలోతు బుజ్జి, మాలోతు మగధ నాయక్, పిల్లుట్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

పోడు భూముల రైతులకు పట్టాలివ్వాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చింతలపాలెం

పోడు భూములను సేద్యం చేసుకుంటున్న ప్రతి ఒక్క రైతులకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల నిర్మాణ కౌన్సిల సమావేశంలో ఆయన మాట్లాడారు. చింతలపాలెం, మేళ్లచెరువు లో ఉన్న పోడు భూములకు పట్టాలి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, చింతలపాలెం మండల కార్యదర్శి చింతిరాల రవి, మేళ్లచెరువు మండల కార్యదర్శి పాపిరెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కోటమ్మ భీమ్సెట్టి పద్మ, శాఖ కార్యదర్శి దొంగలంకరాజు, మేళ్లచెరువు శాఖ కార్యదర్శి ఎలమంద, చిత్తలూరు వీరబాబు, అబ్దుల్ భాష, గోనె అంకయ్య, గంగారెడ్డి, భద్రారెడ్డి, జియాలేద్దీన్, సత్యం, రామారావు, తాళ్లూరి శ్రీను, రామారావు, మంగయ్య, సైదులు, వెంకటరెడ్డి పాల్గొన్నారు..

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-చివ్వెంల

ఇటీవల అకాల మరణం చెందిన మండలంలోని గుంజలూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పెదపోలు శ్రీనివాస్ కుటుంబానికి ఆ పార్టీ కార్యకర్తలు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన సంతాప సభలో శ్రీనివాస్ ను స్మరించుకొని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను తోటి కార్యకర్తలు గుర్తుచేసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయనతో పనిచేసిన రోజులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు అమరారపు శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు దొనకొండ శ్రీనివాస్, సుంకరి ఉపేందర్, బొల్లికొండ సైదులు, పెద్ది అంజయ్య, దొనకొండ మహేష్, పందిరి శోభన్, కొప్పు రాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇవ్వడం పట్ల హర్షం

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలను పీఎంపీలను గుర్తించి వారికి ఉచిత శిక్షణ ఇస్తామని ప్రకటించడం హర్షణీయమని ఆర్ఎంపీలు, పీఎంపీల యూనియన్ మండల అధ్యక్షుడు జలగం రామచంద్రన్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్త వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలను, పీఎంపీలను ఆదుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామెల్ ను పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల వైద్యుల సంఘం అధ్యక్షుడు జలగం రామచంద్రన్ గౌడ్, కార్యదర్శి నాగరాజుగౌడ్, ట్రెజరర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రమేష్ నాయక్, జిల్లా కోశాధికారి జేరుపోతుల లక్ష్మణ్ గౌడ్, పప్పుల వెంకన్న, మద్దెల రవి, వేరుపుల వెంకన్న, పులుసు శేఖర్, మడుపు వెంకటేశ్వర్లు, జక్కుల నాగరాజు, భువనగిరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి పాఠశాలకు అమెరికా విద్యార్థి రాక

నవతెలంగాణ-అర్వపల్లి

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ అధినేత మాన్యశ్రీ షైక్ చాంద్ పాషా సౌజన్యంతో, సంస్థ ప్రతినిధి అర్వపల్లి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి. మల్లేశ్ ఆధ్వర్యంలో 12th Grade చదువుతున్న అమెరికా విద్యార్థిని దీక్ష వచ్చారు. పాఠశాలలో పరిసర ప్రాంతాల్లో దొరికే వస్తువులు, కట్టెపుల్లల్తో ఎదో ఒకటి ఇన్నోవేటివ్ తయారు చేసి ఇక్కడి 9వ తరగతి విద్యార్థులకు చూపించారు. అనంతరం 9 వ తరగతి బాల బాలికలకు 100 మందికి స్కూలు బ్యాగులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మీ , సంస్థ మెంబర్ దీపక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుకర్, శ్రీరాములు, రమేష్, వీరన్న, నాగన్న విమల, శోభ, ప్రసన్న, సునంద, స్వర్ణలత, అంజలి పాల్గొన్నారు.

జగదీశా.. నీకు జన్మంతా రుణపడి ఉంటాం

- జగదీశ్ రెడ్డి వీరాభిమాని ఐతగోని విజయ్ గౌడ్

నవతెలంగాణ-మునుగోడు



తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే చీకట్లు కమ్ముతాయన్న వారికి కనువిప్పు కలిగే విధంగా 24 గంటల కరెంటు ఇచ్చిన మాజీ విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు జన్మంత రుణపడి ఉంటారని జగదీశ్ రెడ్డి వీరాభిమాని ఐతగోని విజయ్ గౌడ్ అన్నారు. గురువారం మాజీ మంత్రి జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచారు. ఈ కార్యక్రమంలో ఈద శరత్ బాబు, గజ్జల బాలరాజు, మారగోని అంజయ్య,యడవల్లి సురేష్ కుమార్,దోటి కరుణాకర్, విజయ్, బొల్లం సైదులు, జంగిలి సాంబయ్య, గుర్రాల సురేష్, సాదురాము, దుబ్బ రాజశేఖర్, ఓరంగంటి శంకర్, నందిపాటి వెంకన్న, బోయ లింగస్వామి, బొలుగూరి శీను, జిల్లా సుఖేందర్ గౌడ్ , బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బోనాల పండుగకు ముస్తాబవుతున్న కాళికామాత దేవాలయం

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని కాళికామాత దేవాలయం బోనాల పండుగ నిర్వహణకు ముస్తాబు అవుతుంది. నేటి నుండి ఈ నెల 22 వరకు బోనాల పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహి ంచనున్నట్లు కాళికామాత వ్యవస్థాపక శాశ్వత అధ్యక్షులు బ్రహ్మదేవర రవిశంకర్ తెలిపారు. గురువారం నకిరేకల్ పట్టణంలో ఆటో ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఉదయం కాళికామాత దేవాలయం ఆవరణలో భక్తి, భజన సంఘాలు హనుమాన్ దేవాలయం, కనకదుర్గమ్మ దేవాలయం, పుట్టపర్తి సాయిబాబా మందిరం, భజన సంఘాలు హిందూ బంధువుల మహిళా భక్తుల ఆధ్వర్యంలో అమ్మవారికి మట్టి గాజులతో అలంకరణ ఉంటుందన్నారు. మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిగా అలంకరణలో భాగస్వాములై పూజా కార్యక్రమంలో పాల్గొనడానికి కోరారు కార్యక్రమంలో కమిటీ సభ్యులు కందాల లక్ష్మీనారాయణ రెడ్డి, గర్రె మురళీమోహన్, వై. వై. రెడ్డి, వీకొండ ప్రకాష్, కొండేటి శ్రీను, ప్రవీణ్, కొమరయ్య, శ్రీనివాస్, నాగయ్య, పరమేష్ పాల్గొన్నారు.

ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే ప్రథమం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేయడం దేశంలోనే ప్రథమమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్నది సాహసోపేతమైన చర్య అని అన్నారు. 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తే రాజకీయాల నుండి తప్పుకుంటామన్న వారికి ఇదో కనువిప్పు అని అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదిక వద్ద గురువారం సాయంత్రం రైతు సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం రైతు వేదిక వద్ద మొక్కను నాటారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, డీసీసీబీ వైస్ చైర్మెన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, నర్రా మోహన్ రెడ్డి, కందిమల్ల శశి పాల్ రెడ్డి, బెల్లీ సత్తయ్య, పల్లపు బుద్ధుడు, వనమా వెంకటేశ్వర్లు, మేడిశెట్టి ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీతో రైతులకు ఎంతో మేలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు చేసిన రుణమాఫీ వల్ల రైతుల ఆర్థిక ఇబ్బందులు పడకుండా వారికి ఎంతో మేలు జరిగిందని సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి లక్ష లక్షల రుణమాఫీ చేయటం చారిత్రాత్మకమన్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వంపై 31 వేల కోట్ల ఆర్థిక భారం పడిందని 11.5 లక్షల మంది రైతులకు ప్రయోజనం కలిగిందన్నారు. రుణమాఫీ చేసిన ప్రభుత్వానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ పట్టణ సహాయ కార్యదర్శి జక్కుల రమేష్ మామిడి నరసయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులు తీసుకున్న రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల మండల పరిధిలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ సంబరాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించే రైతు రుణమాఫీ పథకంతో పాటు రైతు వేదికలలో రైతులతో ముఖాముఖి మాట్లాడే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కంట్లమయ్య, ఎంపీడీవో శేషు కుమార్, వ్యవసాయ అధికారి బాలకృష్ణ,మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, నాయకులు ఓరుగంటి సత్యనారాయణ,కిషన్ రావు, ఉప్పుల రాంబాబు,అజయ్ కుమార్,కొండరాజు, శంకర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని వినతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పట్టణంలోని 11వ వార్డు అర్బన్ కాలనీలో మురుగు కాలువలు నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య 11వ వార్డు శాఖ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి ప్రత్యేక అధికారి జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అర్బన్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేసి,, డ్రెయినేజీ నిర్మించకుండా వదిలేయడం ద్వారా ఇండ్ల నుండి వచ్చే మురుగు నీరు రోడ్లమీద పారి గుంతలు ఏర్పడి దోమలు పెరిగి తీవ్ర అనారోగ్యనికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సిసి రోడ్లు నిర్మాణం చేసిన ప్రాంతాలలో మురికి కాలువలు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, సభ్యులు దండెంపల్లి మారయ్య, పల్లె నగేష్, కాలనీవాసులు కోరే అంజయ్య, సంతోష్‌కుమార్, పద్మ, వెంకట్ రెడ్డి, సామెల్, బిక్షమయ్య, ఇడిగోటి జగన్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులివ్వాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగారేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో గురువారం నిర్వహించిన ఆ పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేండ్ల నుండి రేషన్ కార్డులు ఇవ్వకపోవడం మూలంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పట్టణంలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లను పేద ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీమండల కార్యదర్శి ఏం డి అక్బర్ పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, పట్టణ నాయకులు బొలుగూరి లింగయ్య, దామనూరు అంజయ్య, గుండాల సత్తయ్య బాల్ రెడ్డి, రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-చింతపల్లి

టీఎస్‌యూటీఎఫ్ చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమను మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విటి నగర్, కుర్మేడ్, కుర్మపల్లి, వింజమూరు, చింతపల్లి, మోడల్, కస్తూరిబా గాంధీ మొదలైన పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులచే యూటీఎఫ్ సభ్యులుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె.కృష్ణారెడ్డి, కె.యాదగిరి మాట్లాడారు. నాంపల్లి మండల అధ్యక్షులు ఎస్ నారాయణ, కొండమల్లెపల్లి మండల అధ్యక్షులు జి. శ్రీరాములు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సరెండర్ లీవ్, మెడికల్ రీఎంబర్స్మెంట్, జి.పి.ఎఫ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి స్వామి , మండల నాయకులు సంపత్, దేవకుమార్, గోవర్ధన్, చిన వెంకటేశ్వర్లు, సుందరయ్య,, కుర్మేడ్ గజెటెడ్ ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి, చింతపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామవత్ లక్ష్మి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎస్.వాసవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, రహీమున్నీసా,ఉపాధ్యాయులు సునీల్, గౌతమ్, శ్రీనివాస్, సులేమాన్, శ్రీదేవి, మంజుశ్రీ, సుమతీ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

వ్యాసమహర్షి పురస్కారాలకు చండూరు వాసుల ఎంపిక

నవతెలంగాణ-చండూరు

చండూరు పట్టణానికి చెందిన ఇద్దరు స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయులు మద్దోజు వెంకట సుధీర్ బాబు, డాక్టర్ ఇడికుడ సచ్చిదానందలు వ్యాస మహర్షి పురస్కారానికి ఎంపికయ్యారు. పురస్కారాల వివరాలను హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ అధ్యక్షులు డేగల మహేష్, తెలంగాణ ప్రాంత అధ్యక్షులు రాఘవేంద్ర చారిలు సంయుక్తంగా ప్రకటించారు. వీరిద్దరికీ ఈనెల 21న టి జి వి కళాక్షేత్రం కర్నూలు లో వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకొని జరిగే జాతీయస్థాయి కార్యక్రమంలో పురస్కారాలను అందజేస్తారు. సుధీర్ బాబు చండూరు ఉన్నత పాఠశాలలో, అంగడిపేట గ్రామానికి చెందిన డాక్టర్ సచ్చిదానంద హైదరాబాదులో తెలుగు సహాయోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యారంగంలో వీరు చేసిన తెలుగు భాషాసేవలకు, జాతీయ వాద, ధార్మిక సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాలను అందుకోనున్నారు.

బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-మద్దిరాల

అంకితం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మాజీ శాసన సభ్యురాలు మల్లు స్వరాజ్యం జ్ఞాపకార్థం మండలంలోని మామిండ్లమడవ గ్రామ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు చిన్నారులకు ఉపయోగపడే వస్తువుల బ్యాగులు, మిఠాయి తదితర సామగ్రి మల్లు స్వరాజ్యం కూతురు పాదూరి కరుణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లను, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంకితం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు భీమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మల్లు కపోతంరెడ్డి, మల్లు కళింగరెడ్డి, కొండపల్లి మధుసూదన్ రెడ్డి,కొంపెల్లి నాగయ్య ఏర్పుల గణేష్, సిరపంగు పున్నమ్మలు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వం నమోదు

నవతెలంగాన-చిట్యాలటౌన్

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చిట్యాల జెడ్‌పిహెచ్‌ఎస్‌లో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఈడీ వాళ్లకు పి ఎస్ హెచ్‌ఎంగా ప్రమోషన్‌కు, లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలను నింపడానికి ఉమ్మడి సర్వీస్ రూల్ సాధించడానికి పిఆర్‌టియూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కోసనం కరుణాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోలి స్లీవమ్మ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జానారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు సైబర్ నేరాలపై కళాబృందం వారిచే ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై యాకూబ్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం ఓటీపీ వంటి వివరాలను తెలియజేయవద్దన్నారు .ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు సూచించారుసైబర్ మోసాలపైలి1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలన్నారు. అలాగే ఎవరైనావేధింపులపై కు గురిచేసే 100నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, క్రిష్ణ,చారి, నాగర్జున పాల్గొన్నారు.

నాలుగు డీఏలను విడుదల చేయాలి

నవ తెలంగాణ-మోతె

రాష్ట్ర ప్రభుత్వం నాలుగు డీఏ లను విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో ప్రాథమిక ,ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఆర్ సి రిపోర్టు తెప్పించుకొని వెంటనే పి ఆర్ సి ని ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు ప్రమోషన్లు ఇవ్వగా మిగిలిన ఖాళీలను తిరిగి ప్రమోషన్లతో నింపాలన్నారు కస్తూర్బా పాఠశాలలో ఉద్యోగులకు నెలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు బేసిక్ వేతనము స్కేలు అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింత రెడ్డి పాపిరెడ్డి ఏల సీనయ్య నరేందర్ సాయి శ్యామ్ వీరన్న శీను పాల్గొన్నారు

రుణమాఫీ.. రైతుల సంబరాలు

- లక్షలోపు రైతుల రుణాలు మాఫీ
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతుల సంబరాలు, పాలాభిషేకాలు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని కుంట్లగూడెం గ్రామ రైతు వేదికలో బుధవారం ఏర్పాటు చేసిన సదస్సు రైతు రుణమాఫీ సందర్భంగా రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని రైతు వేదికలో రైతులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ పై క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్ ఎమ్మార్వో శివకోట హరికృష్ణ ఏవో నాగరాజు ఏఈఓలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంజీవరెడ్డి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహగౌడ్ రైతులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి మండలంలో అనాజిపురం రైతు వేదిక కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్‌రెడ్డికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, భువనగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్, తోటకూర వెంకటేష్ యాదవ్, అల్లంల జంగయ్య , బాబురావు పిట్టల రజిత, సుక్క స్వామి, మైలారం వెంకటేశం గొల్లపల్లి అశోక్, సతీష్ పవన్, పచ్చ పొండు లు పాల్గొన్నారు.

మోటకొండూర్: గురువారం చాడ రైతువేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి చేతుల మీదుగా రుణ మాఫీ కార్యక్రమం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పీఏసీఎస్ వైస్ చైర్మెన్ గంధమల్ల జహంగీర్, వంగపల్లి వైస్ చైర్మెన్ ఎగ్గిడి బాలయ్య మండల వ్యవసాయ అధికారి సుజాత, ఏఈఓ రమేష్, సురేష్, శివాని, సంధ్య, చాడ గ్రామం పంచాయితి సెక్రటరీ రాజశేఖర్, రైతులు శశిధర్ రెడ్డి, మదర్, విఠ్ఠల్ రెడ్డి, నరేందర్, కొంతం మోహన్ రెడ్డి, మరియు రైతులందరు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పురపాలక కేంద్రంలో నేతాజీ చౌరస్తా నుంచి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భీమనపల్లి గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటుచేసిన సీఎం సందేశం కార్యక్రమాన్ని వినడానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేశం సామ మధుసూదన్ రెడ్డి మోహన్‌రెడ్డి భారత లవకుమార్, మరి నరసింహారెడ్డి వ్యవసాయ శాఖ అధికారి ఎజాస్ అలీ ఖాన్ అధికారులు కొట్టం కరుణాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు తదితరులు వమండల పట్టణ శాఖ నాయకులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : రైతులకు రుణ మాఫీ చేసిన సందర్భంగా గుట్టలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల వరకు ర్యాలీగా వెళ్లి నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు పట్టణ అధ్యక్షులు భండరవు బిక్షపతి గౌడ్, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్, మాజి ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ యాదవ్,గౌళికర్ అరుణ రాజేష్,గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్,, బిట్టు సరోజ హరీష్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ తాడెపత్రి ఆంజనేయులు, సుడుగు శ్రీనివాస్ రెడ్డి, గుండు నరసింహ గౌడ్, ములుగు శ్రీరాములు,గుండు జ్యోతి గౌడ్,, గుండ్లపల్లి నరసింహ గౌడ్, గుడ్ల నరేష్ కుమార్, బరిగె రామచందర్, కొకుంట్ల బాల్రెడ్డి, వస్పరి భరత్ కుమార్, గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, కేసరి బాలరాజ్ గౌడ్, భాస్కర్, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంఎ ఎజాజ్, నీలం పద్మా వెంకటస్వామి, కే సాగర్ రెడ్డి, ఎండి జైనోద్దీన్, బీజాని భాస్కర్, ముదిగొండ శ్రీకాంత్, పోరాల సతీష్, కల కుంట్ల లోకేష్, జూకంటి సంపత్, ఉప్పలయ్య, ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజాపేట: మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గురువారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి రైతులు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, రాంజీ నాయక్, విఠల్ నాయక్, రఘునాథపురం అధ్యక్షులు రమేష్, నమిల కేదారి గౌడ్, గౌర బక్కయ్య, కాల్వపల్లి కళ్లం పాండు, గొలనుకొండ బిక్షపతి సిరిపంగ లక్ష్మణ్, ఆర్కాల గాల్ రెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, రేగు సిద్దులు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు అనుబంధ విభాగాల అధ్యక్షులు రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు ముఖ్యమంత్రి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్‌లో విన్నారు. రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

చింతపల్లి: ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం హర్షించదగ్గ చరిత్రాత్మక విషయమని పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య పేర్కొన్నారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సంబరాల కార్యక్రమంలో భాగంగా చింతపల్లి ఎక్స్ రోడ్ పై రైతులు పెద్ద ఎత్తున పాల్గొని, నినాదాలు చేస్తూ, టపాకాయ కాల్చారు. అనంతరం రైతులతో ర్యాలీలో మండల కేంద్రంలో రైతు వేదిక వరకు రైతులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి అందరు కట్టుబడి ఉండి పనిచేసే విధంగా అధికారులు వ్యవహరించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుని నిర్ణయానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండి పనిచేయడమే లక్ష్యంగా అధికారులు వ్యవహరించాలన్నారు. దేశ చరిత్రలోనే 31 వేల కోట్ల రూపాయలు బ్యాంకులు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వంతో చర్చలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులకు మండల కేంద్రంలో గల రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఈ కార్యక్రమానికి హాజరైన రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ విన్న తర్వాత సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, గుండ్లపల్లి నరసింహారెడ్డి, కొప్పుల అశోక్ గౌడ్, మాజీ వైస్ఎంపీపీ రవికుమార్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, చింతపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గోవిందు రవికుమార్, ఎల్లంకి రాధా కిషన్, ఎండి. సిద్ధిక్ బాబా , గువ్వల శ్రీనివాస్ రెడ్డి, సాయిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ కేశగోని రవీందర్ గౌడ్, పి ఎ సి ఎస్ డైరెక్టర్లు ఈరటి మల్లేష్, కృష్ణ, వీరమల్ల శ్రీను, నేరటి పెద్దమ్మ, వ్యవసాయ శాఖ ఏఈఓలు, నరసింహ్మా మధు, అరుణ్, మాధురి, మండలంలోని వివిధ గ్రామాల రైతులు, పలు గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధేయమనికాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డం సాగర్ అన్నారు. గురువారం రైతు రుణమాఫీ కి నిధులు విడుదల చేసిన సందర్భంగా మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి ల చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర ఏ రాష్ట్రానికి కానీ, ఏ పార్టీ కి కానీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఎప్పుడు రైతుల పక్షపాతి రైతుల సంక్షేమంకోరే పార్టీ అని అన్నారు. ఆనాడు వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని చంద్రశేఖర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు నెమలి శ్రీధర్ రెడ్డి, శౌరి నాయక్, హచ్చు నాయక్,వెంకన్న,పాపి రెడ్డి, నాగేందర్ నాయక్, జవహర్,కాశీరాం, శంకర్ నాయక్, జబ్బార్, గురునాథం, శ్రీనివాస్ రెడ్డి, బిచ్యాలు నాయక్, ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజోలు, సర్దార్, అంజి, మల్లయ్య, మైసయ్య, నాగ, రాజు, వృధ్ధి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు బాంధవుడుక నిలిచిన నాయకుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో రైతులు, ముఖ్యకార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త క్రిష్ణమూర్తి జిల్లా కార్యదర్శి పచ్చిపాల వెంకన్న యాదవ్, సేవాదల్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్, ఎస్ సి సెల్ అధ్యక్షులు బరపటి ఉపేందర్ మామునూరి ఉపేందర్, యేలేటి శ్యామ్ రెడ్డి, బొబ్బిలి వెంకన్న , పులిగిల్ల లింగన్ననలమాస ఉపేందర్ సుల్తాన్ నరేష్, య తదితరులు పాల్గొన్నారు.:

నకిరేకల్ మున్సిపాలిటీలో ప్రజా పాలన సేవా కేంద్రం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ డి బాలయ్య తెలిపారు. ప్రజాపాలన సేవా కేంద్రం కార్యాలయ పనివేళలో అందుబాటులో ఉంటుందన్నారు. గృహ జ్యోతి, మహాలక్ష్మి గ్యాస్ పథకాలకు సంబంధించి తప్పులను సవరణ చేసుకోవడానికి అవకాశం ఉన్నదన్నారు. ఇప్పటివరకు సేవా కేంద్రం నందు 520 దరఖాస్తులు సరిచేయబడ్డాయని, ఇంకా ఎవరైనా సవరణ చేసుకోవాలనుకుంటే ప్రజాపాలన సేవా కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

వృద్ధాశ్రమంలో అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జనయేత్రి ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు గాదె నరసింహ జన్మదినం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు నల్లగొండ జిల్లా జనయే త్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు గాదె నరసింహ ,రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాజాల కృష్ణ, కోట సైదులు, మాజీ కౌన్సిలర్, సిపిఐఎం పట్టణ కార్యదర్శి ఎండీ. సలీం, వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు పిచ్చమ్మ, ఫౌండేషన్ సభ్యులు రాధాకృష్ణ, ఉదయ్ కిరణ్, దేవయ్య, యాదగిరి, సతీష్, క్రాంతి, శ్రీను పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నకిరేకల్

రైతులకు ఏకకాల రుణమాఫీ సందర్భంగా గురువారం ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ సెంటర్‌లో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్‌యాదవ్, నాయకులు ఏకుల గణేష్, కొనతం శౌర్య, పాలడుగు సందీప్, ఎండి జాని, మాద వంశీ, బండి శ్రీను, అబ్బగోని శివ, సృజన్, కేతపల్లి మండల నాయకులు తూముల సుధీర్, సాయి, వినయ్ పాల్గొన్నారు.

21న మిర్యాలగూడలో అండర్ - 25,19, 16 క్రికెట్ జిల్లా జట్ల ఎంపిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలుర అండర్ -25, అండర్-19, అండర్ -16 క్రికెట్ కేటగిరీ జట్టు ఎంపిక ఈ నెల 21న మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలోని క్లియో స్పోర్ట్స్ ఎరిన స్టేడియంలో నిర్వహించనున్నట్టు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎన్. శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు బహిరంగ ఎంపిక కార్యక్రమానికి ఈ నెల 21మధ్యాహ్నం ఒంటి గంట వరకు హాజరు కావాలని కోరారు. క్రీడాకారులు తమ ఒరిజినల్ గుర్తింపు పత్రాలు, స్కూల్ సర్టిఫికెట్ ప్రకారం జన్మదిన, ఆధార్ కార్డు ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని కోరారు. ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి తిరిగి ఇస్తామని తెలిపారు.

టీఎస్ పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ఉపాధ్యాయుల హక్కుల, సమస్యల పరిష్కారం కోసం టీఎస్ పీ.ఆర్.టీ.యు నిరంతరం కృషి చేస్తుందని మండల శాఖ అధ్యక్షులు కే.మున్నానాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ పాఠశాల జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు తరాల పరమేష్ సమక్షంలో టీఎస్ పీ.ఆర్.టీ.యు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ మాట అంగన్వాడీ బడిబాట

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని అక్కనపల్లి ఐసీడీఎస్ సెక్టార్ పరిధిలోగల ఏపీ లింగోటం గ్రామంలో గురువారం అమ్మ మాట అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమం పథకాల గురించి వివరించారు. ఐదేండ్లలోపు చిన్నారులకు ఎల్ కే జి, యూకేజీ ద్వారా ఆంగ్ల మధ్యమంలో విద్యాబోధన ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నూనె యాదమ్మ, కే కళ్యాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిషేధిత గుట్కా, పాన్ మసాలా పట్టివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

భారీ స్థాయిలో ప్రమాదకరమైన గుట్కా, పాన్ మసాలా స్వాధీనం చేసుకున్నామని దానికి సంబంధించిన ఇద్దరిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పర్చి రిమాండ్ చేశామని డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. గురువారం రాత్రి స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన గోపాలపు రాజు, ఆకుతోట నరసింహ వద్ద నుంచి రూ.11,14,010 విలువ కలిగిన గుట్కా, పాన్ మసాలాలు స్వాధీనం చేసుకొన్నమని తెలిపారు. ప్రమాదకరమైన నిషేధిత గుట్కా, పాన్ మసాలాలపై ఉక్కుపాదం మోపాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో.. జిల్లా యస్పి ఆదేశాల మేరకు ఈ నెల 16 న వన్ టౌన్ పోలీసులు పెద్ద బజార్ లోని రెండు షాపులలో జరిగిన దాడిలో ఓం ట్రేడర్స్ షాపు నందు సుమారు రూ. 3,46,370 విలువ గల, ఓం సాయి ట్రేడర్స్ లో 7,67,640 విలువ గల నిషేధిత గుట్కా, పొగాకు సంబంధిత నిషేధిత ఉత్పత్తులు స్వాధీన పరుచుకున్నట్టు తెలిపారు. వీరి వద్ద నుంచి గతంలో 15 లక్షల విలువగల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. కేసును చేదించిన సిఐ సుధాకర్ ఎస్ఐ శ్రీను నాయక్ రవికుమార్ హెడ్ కానిస్టేబుల్ వి రాధాకృష్ణ పోలీస్ కానిస్టేబుల్ శ్రీను ఎస్ వెంకటేశ్వర్లు పి నాగరాజు మహిళా కానిస్టేబుల్ ఎస్. మీనా లను ఆయన అభినందించారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: సంకినేని

నవతెలంగాణ-తిరుమలగిరి



హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక పెన్షనర్ల భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరితపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు హామీలు అమలు చేయడం లేదన్నారు.వర్షాకాలం మొదలైన రైతులకు పెట్టుబడి సాయం కోసం ఇప్పటివరకు రైతుబంధు అందించలేదన్నారు. ఎన్నికలకు ముందు ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రేషన్ కార్డును కుటుంబంగా పరిగణించి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయడమేనని ఆరోపించారు.పాసుబుక్ ఆధారంగా రెండు లక్షల లోపు రుణాలు తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూనియర్ విద్యార్థులకు స్ఫూర్తిని అందించాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

జూనియర్ కాలేజీలలో కొత్త చేరే జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శనం వహించి, వారితో స్నేహభావంతో మెలగాలని ఎన్ఆర్ఎస్ కాలేజ్ చైర్మెన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. పట్టణంలోని ఎన్ ఆర్ఎస్ జూనియర్ కాలేజీలో గురువారం జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు వెల్కమ్ పార్టీ నిర్వహించి మాట్లాడారు. సీనియర్, జూనియర్ విద్యార్థులు పరస్పరం సహకారం అందించుకొని కాలేజ్ కు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం కాలేజ్ కు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, వైస్ ప్రిన్సిపల్ జీ వీ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా సూర్యనారాయణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మండల పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కౌలురైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కోప్పోజు సూర్యనారాయణ జూలై 16, 17 తేదీలలో ఢిల్లీలో జరిగిన ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఏఐకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని రైతులు పండించిన పంటలకు పెట్టిన పెట్టుబడి కి 50శాతం మద్దతు ధర కేంద్రం ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో కంబాల శ్రీనివాస్ సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు పొనుగుపాటి వాసుదేవరావు జక్కుల రమేష్ ధనరాజు రెడ్డి తదితరులు పాల్గొని సూర్యనారాయణ న అభినందించారు.

నోటుబుక్స్ పంపిణీ చేయడం అభినందనీయం

- టూ టౌన్ సీఐ డానియల్ కుమార్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



స్కూల్ విద్యార్థులకు జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని టూ టౌన్ సీఐ డానియల్ కుమార్ అన్నారు. ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, జిల్లా మాజీ అధ్యక్షులు గాదె నరసింహ పుట్టినరోజు సందర్భంగా గురువారం పట్టణంలోని పెద్ద బండ ప్రైమరీ పాఠశాలలో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రింకింగ్ వాటర్ క్యాన్, నోటుబుక్స్, పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైనటువంటి నోట్ బుక్స్, పెన్స్, పాడ్స్ పంపిణీ చేసినందుకు ఫౌండేషన్ వారికి, సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాజాల కృష్ణకోట సైదులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రీనాథ్, దేవయ్య, యాదగిరి, సతీష్, క్రాంతి, ఉదయ్ కిరణ్, రాధాకృష్ణ, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

పార్తి గ్యాంగ్‌లో మూడో సభ్యుడు అరెస్ట్

- నిందితుడు నుండి లక్ష రూపాయల నగదు స్వాధీనం
- డీఎస్పీ శివరామిరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ రాచకొండ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పలు స్టేషన్లలో నిందితులుగా ఉన్న పార్తి గ్యాంగ్‌లోని మూడో సభ్యుడిని అరెస్టు చేసి అతని నుండి లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు నల్లగొండ డిఎస్పి కె. శివరామిరెడ్డి తెలిపారు. గురువారం నల్లగొండలోని డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పట్టుబడ్డ నిందితుడి వివరాలను ఆయన వెల్లడించారు. పార్తి గ్యాంగ్ లోని మూడో సభ్యుడైన మహారాష్ట్రకు చెందిన రాజ్ కపూర్ త్రిబోవన్ అలియాస్ రాజ్ కుమార్ ను అరెస్టు చేసినట్టు ఆయన చెప్పారు. అత్యంత ప్రమాదకరమైన ఈ గ్యాంగ్ సభ్యులు నేషనల్ హైవేలపై వాహనాలను ఆపి దొంగతనాలకు పాల్పడడమే కాకుండా దొంగతనాలను అడ్డుకునేందుకు యత్నించే వారిని విచక్షణారహితంగా పొడిచి చంపుతారని ఆయన చెప్పారు. ఈ సంవత్సరం మే 18వ తేదీన కట్టంగూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేషనల్ హైవే పై నిద్రిస్తున్న కృష్ణాజిల్లా పామర్రు మండలం చాట్లవానిపురం గ్రామానికి చెందిన కొల్లూరి రాజవర్ధన్ ను ముఠా సభ్యులు దారుణంగా హత మార్చి అతని వద్ద ఉన్న 14,500 రూపాయల నగదును దోచుకున్నారని పేర్కొన్నారు. ఈ కేసులో నిందితులు అయిన నలుగురు సభ్యులు గల ముఠాలో ఈనెల 5వ తేదీన ఇద్దరు నిందితులను పట్టుకున్నామని డిఎస్పి శివరామిరెడ్డి తెలిపారు. ఈ ముఠాలో మూడో సభ్యుడైన రాజ్ కుమార్ త్రిబోవన్ ను అరెస్టు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. పట్టుబడ్డ నిందితుడు నల్లగొండ జిల్లా, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తొమ్మిది కేసులలో నిందితుడని ఆయన వెల్లడించారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన నార్కెట్ పల్లి సిఐ కే. నాగరాజు, కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గౌడ్, చిట్యాల ఎస్ఐ డి. సైదా బాబు, ఎస్సైలు సుధీర్, శ్రీను, సిబ్బంది అఫ్జల్, విష్ణు, ఖలీల్, నరహరి ,కార్తిక లను ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

బలరాం మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు టీయస్‌యూటీయఫ్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిన నల్లబెల్లి బలరాం అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేసిన బలరాం మరణం యూటీఎఫ్ ఉద్యమానికి, ఉపాధ్యాయ రంగ అభివృద్ధికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలో పేద కుటుంబంలో జన్మించిన బలరాం అకాల మరణం పట్ల వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.(గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చదువు మీద శ్రద్ధ వహించాలి అని, పేద విద్యార్థులను గుర్తించి ప్రోత్సాహం కలిగించే వారిని కొనియాడారు.